## గని గ్రామ పొలాల్లో.. చిరుత పులి సంచారం..!

- మేకల మందపై చిరుత పులి దాడి....
- చిరుత పులి దాడిలో ఒక మేక మృతి
- భయాందోళనలో గని గ్రామ ప్రజలు
- చిరుతపులి కనిపిస్తే సమాచారం ఇవ్వండి
- ఫారెస్టు అధికారులు





**గడివేముల, జూన్21, ప్రభాతవార్త;** మండలంలోని గని గ్రామ సమీప పొలాల్లో శనివారంనాడు చిరుతపులి దాడిలో ఒక మేక మృతిచెందిన ఘటన చోటు చేసుకుంది. గని గ్రామ సమీప పొలాల్లో గొర్రెల కాపరులు గొర్రెలను మేపుతుండగా చిరుతపులి దాడి చేయగా చిరుతపులి దాడిలో ఒక మేక మృతిచెందినట్లు గొర్రెల కాపర్లు గ్రామస్తులకు సమాచారం అందించారు. గ్రామస్తులు వెంటనే ఫారెస్టు అధికారులకు సమాచారం అందించారు. బేతంచెర్ల ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ జి.కిరణ్‌కుమార్, గని బీట్ ఆఫీసర్ జి.హనుకుమార్, గోరుకల్లు బీట్ ఆఫీసర్ ఎస్.అబ్దుల్‌కలాంలు సంఘటన స్థలానికి చేరుకుని పులి అడుగుజాడలను పరిశీలించారు. ఆనవాళ్లను ఉన్నతాధి కారులకు తెలియజేసి చిరుతపులి జాడలు అని తేల్చి చెప్పారు. ఆయా చుట్టుపక్కల పొలాలకు వెళ్లే రైతులు, గని గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిరుతపులి కనిపించి నట్లయితే తమకు సమాచారం అందించాలని ఫారెస్టు అధికారులు తెలిపారు. అలాగే గ్రామంలో చిరుతపులి సంచారం ఉన్నందున గ్రామ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని దండోరా వేయించినట్లు ఫారెస్టు అధికారులు చెప్పారు. పొలాలకు వెళ్లే రైతులు, గొర్రెల కాపరులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## యోగా జీవితంలో దైనందిన జీవితంలో భాగం కావాలి

- జిల్లా వ్యాప్తంగా యోగాంధ్రలో పాల్గొన్న 9లక్షల మంది





**నంద్యాల, జూన్ 21, ప్రభాతవార్త ప్రతినిధి**

మన దైనందిన జీవితంలో యోగా ఒక భాగంగ కావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సూచించారు. శనివారం నంద్యాల టెక్కె మార్కెట్‌యార్డు ప్రాంగణంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విశాఖ నుంచి లైవ్ ద్వారా దేశప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబుల యోగాంధ్ర కార్యక్రమాని న్ని వీక్షిస్తూ యోగ ప్రోటోకాల్ ప్రకారం జిల్లా కలెక్టర్‌తో పాటు ఎంఎల్‌సి ఇసాక్‌బాష, జిల్లా ఎస్‌పి అధిరాజ్‌సింగ్‌రాణా, జాయింటుకలెక్టర్ విష్ణుచరణ్, మాజీ మంత్రి ఏరాసుప్రతాపరెడ్డి, జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు భారీసంఖ్యలో సుమారు 5,500 ప్రదేశాల్లో యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 9లక్షల మంది యోగాకు సంబంధించి కార్యక్రమాలు చేపట్టారన్నారు. విజయవంతం చేసినందుకు ప్రజలకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. యోగాపై వివిధరకాల పోటీలు నిర్వ హించగా రాష్ట్రస్థాయిలో నంద్యాల జిల్లాకు ప్రథమ బహుమతి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్ హెచ్ఓ వెంకటరమణ, మున్సిపల్ కమీషనర్ శేషన్న, ఆయుష్‌శాఖ సీనియర్ మెడికల్ అధికారి యశోధర, ఆర్‌డిఓ విశ్వనాథ్, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, యోగా గురువులు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వందనం..తల్లులకు..టెన్షన్..!

- ఇటు బ్యాంకులకు..అటు సచివాలయాలకు.
- లబ్ధి పొందని కుటుంబాలు ఉరుకులు పరుగులు..
- తమ పిల్లలకు లబ్ధి దక్కేనో..లేదోనన్న అందోళన..
- కనీసం వివరాలు చెప్పేందుకు కూడా కరువైన డేటా..



**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన తల్లికి వందనం పథకం విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వు, తల్లుల తలుపుల్లో ఆనంద డోలికలు ఊగాయి..ముఖ్యంగా కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం వర్తింపచేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎంత అట్టహాసంగా పథకం అమలు చేసారు.. అయితే జిల్లాలోని కొంత వరకు విద్యార్థుల తల్లుల ఖాతాకు నగదు మొత్తం ఇప్పటికి జమ కాని వారు ఉన్నారు.. తల్లికి వందనం లబ్ధి పొందని కుటుంబాలు ఇటు బ్యాంకులకు, అటు సచివాలయాలకు ఉరుకులు, పరుగులుతీయడం అనివార్యమయింది..**

**కోసిగి, జూన్ 21, ప్రభాతవార్త** ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబందించి అర్హులైన విద్యార్థినీ, విద్యార్థులకు కూటమి ప్రభఉత్వం అందించినట్లుచెబుతున్న తల్లికి వందనం పథకం లబ్ధి పొందక అధిక శాతం మంది ఆందోళన చెందుతున్నట్లు పరిస్థితులు చెబుతున్నాయి..ఏ కారణం వల్లనో తెలియదు కానీ చాలా మంది విద్యార్థినీ విద్యార్థులకు సంబందించి బ్యాంకు ఖాతాల్లో నగదు జమకాని పరిస్థిత నెలకొందన్నది నిర్వి వాదాంశం..బ్యాంకులు, సచివాల యాల్లో తగు సమాచారం దొరకక పోవడంతో చాలా మంది మండలా ల్లోని విద్యాశాఖ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారు.. దురదృష్టవశాత్తు జిల్లా విద్యాశాఖ వద్ద కూడా తల్లికి వందనం పథకానికి సంబందించి అర్హులు ఎంత మంది ఉన్నారు.. ఎంతమందికిలబ్ధి చేకూరింది.. ఎంత మంది లబ్ధికి దూరమై అవస్థలు పడుతున్నారన్న వివరాలు లేకపోవయాయి.. దీంతో వ్యయ ప్రయాసలకోర్చి ఆయామండల విద్యాశాఖ కార్యాలయాలను ఆశ్రయించిన వారికి నిరాశే మిగులుతోంది.. వాస్తవానికి ఆయా కారణాలతో లబ్ధి పొందని వారు ఆందోళనచెందవద్దని ప్రభుత్వ అధికారులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో బాధితులకు తగు సమాచారం లభించని నేపథ్యం రకరకాల అపోహాలకు తెరలేపినట్లవుతోంది.. తల్లికి వందనం పతకం లబ్ధికి ఎంత మంది అర్హులున్నారు.. ఎంతమందికి లబ్ధి చేకూరింది.. లబ్ధికి దూరంగా ఎంతమందిఉనా న్నరు.. వంటి వివరాలన్నీ అమరావతి నుంచే రావాలన్నది తెలుస్తోంది.. వాస్తవానికి ఇదే నేపథ్యం మరి కొన్నాళ్లు కొనసాగితే అధికారులుబాధితులకు సమాధానం చెప్పుకోలేరని పరిస్థితులు చెప్పకనే చెబుతున్నాయి.. జిల్లా వ్యాప్తంగా ఒకటి నుండి పదో తరగతి వరకు వేలాది మందివిద్యార్థులు తల్లికి వందనం లబ్ధి కోసం పాకులాడుతున న్నట్లు బహిరంగానే బయటపడు తున్నాయి..పారదర్శకతకు పెద్దపీట వేసినట్లు చెబుతున్నకూటమి ప్రభుత్వం ఇప్పటికైనా స్థానిక పరిస్థితులపై సీరియస్‌గా స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉదిగా తల్లులు, ప్రముఖులు కోరుతున్నారు. సచివాలయాలకు వెళ్లితే కనీసం వివరాలు చెప్పేందుకు డేటా పనిచేయడం లేదని సచివాలయ సిబ్బంది తెలుపుతున్నారు.. దీనికి తోడు ఆయా సచివాలయాల్లో సిబ్బంది లేకపోవడంతో మరీ దారుణంగా మారింది.. ఎవరిని అడగాలో తెలియక తల్లులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు..

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

- జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి

**నంద్యాల, జూన్ 21, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రతి నెల మూడవశనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని ఇంటితో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ జిఇ.రాజకుమారి అన్నారు. నంద్యాల పట్టణంలోని టెక్కెమార్కెట్‌యార్డు ప్రాంగణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం అనంతరం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మార్కెట్ యార్డులోని పిచ్చి మొక క్కలు చెత్తాచెదారాన్ని తొలగించి మొక క్కలు నాటే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. జాయింటుకలెక్టర్ విష్ణుచరణ్, జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వ ఆదేశాలమేరకు మూడవ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నంద్యాల జిల్లాను స్వచ్ఛమైన ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ముమ్మరపారిశుద్ధ్య చర్యలు దోహదపడతాయన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రజల నుంచి పెద్దఎత్తున భాగస్వామ్యం కావాలని కలెక్టర్ వెల్లడించారు. అనంతరం మార్కెట్‌యార్డు ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమంలో కలెక్టర్, జెసిలు పాల్గొన్నారు.



## ప్రేమ వ్యవహారాన్ని.. చోరీ కేసుగా మార్చు చేశారా..!?

: యమపాశం అంచుల్లో యువకుడు

**నంద్యాల, జూన్ 21, ప్రభాతవార్త ప్రతినిధి**



బనగానపల్లె మండలం పలుకూరు గ్రామానికి దళిత యువకుడిపై పోలీ సులు వ్యవహరించిన తీరు చర్చినీయాంశంగా మారింది. దళితుడు అయినందున అగ్రవర్ణాల వారి ఒత్తిడితోనే పోలీసులు యువకుడిపై చోరీ కేసు నమోదు చేసి వేధించి ఆత్మ హత్యకు పాల్పడేలా చేశారనే వాదనలు వినిపిస్తున్నాయి. పలుకూరు గ్రామానికి చెందిన దళిత ప్రేమకుమార్ అదే గ్రామానికి చెందిన వడ్డెర యువతి ప్రేమించుకున్నారు. ఈ క్రమంలో వారు గత శనివారం ఇంటి నుంచి బయటకు వెళ్లారు. గ్రామంలో దళితులు, అగ్రవర్ణాల మధ్య ఈ ప్రేమ వ్యవహారం తారాస్థాయికి చేరిన నేపథ్యంలో ఇచ్చిన మాట మేరకు వారు బయకు వెళ్లిన గంటలోపు దళితులు యువతిని కుటుంబీలకు అప్పగించారు. అయితే పోలీసుల అగ్రవర్ణాల వారి ఒత్తిడి మేరకు ప్రేమ్‌కుమార్‌పై చోరీ కేసు నమోదుచేయడం విమర్శల పాలవుతున్నది. ఒకవైపు పోలీసుల వేధింపులు, మరో వైపు అగ్రవర్ణాల యువతికి చెందిన బంధువుల వేధింపులు తాళలేక ప్రేమ్‌కుమార్ విషపు ద్రావణం సేవించి పరిస్థితి విషమించడంతో ఆసుపత్రి పాలయ్యారు. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి నుంచి మెరుగైన వైద్యం నంద్యాలలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రేమ్‌కుమార్ ఆసుపత్రిలో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. యువకుడికి ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారన్నది ప్రశ్న, ప్రేమ వ్యవహారం ఒక పలుకూరులో చోటుచేసుకున్న ఘటనే కాదు. ప్రేమలో పడటం సహజం. పోలీసులు ఎందుకు అత్యుత్సాహం ప్రదర్శించారో ఈ అంశంలో స్పష్టం కాలేదు. ఏమైనా జరుగరానిది జరిగితే కుటుంబానికి ఏమి సమాధానం చెబుతారన్నది ప్రశ న్న. అగ్రవర్ణాల యువతిని ప్రేమించిన పాపానికి చోరీ కేసు నమోదు చేయించి ఆత్మహత్యకు ప్రేరేపించినట్లుగా తెలుస్తుంది. వాళ్లిద్దరు ఇష్టపడినప్పటకి పెద్దలు అంగీకరించకపోవడం సహజం. అనంతరం చోటు చేసుకున్న పరిణామాలు ఒకింత ఇబ్బందిపెట్టేలా ఉన్నాయనేది స్పష్టమవుతున్నది. ఇందులో తప్పెవరది అన్నది ముఖ్యం కాదు. ఒక ఘటన తర్వాత ఇంకో ఘటనకు బాధ్యులెవరన్నది ప్రశ్న. పోలీసులు వాస్తవ పరిసి థ్ తులకు అనుగుణంగా ముందుకు వెళితే ఒక సమస్యకు మరో సమస్య ఉత్పన్నం కాదని పలువురు సూచిస్తున్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో సమీక్ష సమావేశం

**నంద్యాల, జూన్ 21 ప్రభాతవార్త ప్రతినిధి,:** కేసు నిరూపణ చేసి, నిందితులకు శిక్ష పడినప్పుడే బాధితులకు న్యాయం జరుగుతుంది . ప్రతి కేసు నిరూపణ చేయుటకు చిత్తశుద్ధితో పనిచేసి, బాధితులకు న్యాయం చేయవలసిన మహత్తర బాధ్యత మీపై ఉన్నది... .నిజాయితీగా పనిచేసిన వారికి రివార్డులతో ప్రోత్సహిస్తాం.. చట్టాన్ని అతిక్రమించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరిక.జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆద్వర్యంలో నేడు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ మరియు జిల్లా నేర ఘణాంకాల సేకరణ,విశ్లేషణ,నిర్వహణ,సంస్థ పోలీసు అధికారుల సమక్షంలో జిల్లాలోని కోర్టు కానిస్టేబుళ్లు, కోర్ట్ మానిటరింగ్ సిస్టం అధికార సిబ్బందితో స్థానిక పోలీస్ కన్ఫరెన్స్ హాల్ నందు పెండింగ్ కేసుల స్థితిగతులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.



# యోగాంధ్రతో ఆరోగ్యం..!

: కర్నూలు జిల్లాలో 12.76 లక్షల మంది యోగాంధ్రలో రిజిస్ట్రేషన్..
: జిల్లాలో విజయవంతంగా యోగాంధ్ర కార్యక్రమం
: నిత్య జీవితంలో యోగా ఒక భాగం : జిల్లా కలెక్టర్





**కర్నూలు, జూన్ 21, ప్రభాతవార్త :** ఆరోగ్య, సుసంపన్న, ఆనంద ఆంధ్ర ప్రదేశ్ కోసం రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కర్నూలు నగరంలోని ఔట్ డోర్ స్టేడియంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, జిల్లా అధికారులు,యోగభ్యాసకులు పాల్గొని యోగాసనాలు వేశారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా మరియు సంపన్నంగా ఉండాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా అన్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే ముందుగా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించిందన్నారు.. అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా మన రాష్ట్రం ఒక రికార్డును సృష్టించిందన్నారు...రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల 39 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకుంటే అందులో అత్యధికంగా కర్నూలు జిల్లా నుండి 12 లక్షల 76 వేల మందిని రిజిస్ట్రేషన్ చేయగలి గామన్నారు. నెలరోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు, పారిశుద్ధ్య కార్మికులు, ఉద్యోగస్తులు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు.. దాదాపుగా 5 వేల 287 వెన్యూ లలో శిక్షణ కార్యక్రమాలను ఇచ్చామన్నారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో యోగా కు సంబంధించిన పోటీలు నిర్వహించామని, జిల్లా నుండి రాష్ట్ర స్థాయిలో కూడా పోటీలలో పాల్గొన్నారని, పోటీల్లో గెలుపొందిన వారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.. థిమాటిక్ యోగా కార్యక్రమంలో భాగంగా జూన్ 17 వ తేదీ కర్నూల్ అవుట్డోర్ స్టేడియంలో 5 వేల మందితో ఇదే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు... అదే విధంగా 3 పర్యాటక ప్రదేశాలలో కూడా 2 వేల 300 మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు.. గ్రామ సచివాలయ సిబ్బంది నుండి జాయింట్ కలెక్టర్ వరకు అందరూ నెల రోజుల పాటు కృషి చేశారని, కలెక్టర్ ఈ సందర్భంగా వారందరికీ అభినందనలు తెలిపారు. అలాగే యోగా మాస్టర్లు కూడా ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా కృషి చేశారని కలెక్టర్ అభినందించారు.. యోగాను ఆపకుండా, ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు..యోగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క పౌరుడు సర్టిఫికెట్ ను తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం లో పాల్గొన్న విద్యా ర్థులు,మహిళలు, అధికారులు అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం 3 వ శని వారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలతో కలెక్టర్ అందరితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించి మొక్కలు అందచేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్,విద్యాసంస్థల అధినేత కె.వి.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఆపరేషన్.. ఏలనో..!

: కాసుల కోసం కక్కుర్తి పడుతున్న వైద్యులు
: అవసరం లేకపోయినా శస్త్రచికిత్స చేసి కాన్పులు
: కన్నెత్తి చూడని వైద్య ఆరోగ్య శాఖాధికారులు



**నవమోసాలు మోసి ఎన్నో ఆశలతో బిడ్డకు జన్మనిచ్చేందుకు ఆస్పత్రులకు వస్తున్న గర్భిణుల ప్రాణాలతో ప్రైవేటు వైద్యులు చెలగాటమాడుతున్నారు. కాసుల కోసం కక్కుర్తి పడి సిజేరియన్లు చేస్తున్నారు. సాధారణ ప్రసవా నికి అవకాశం ఉన్నా.. ఆపరేషన్ కే మొగ్గుచూపుతున్నారు. కొన్నిసార్లు ఆపరేషన్ వికటించి తల్లి, లేదా బిడ్డ ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయి.**

**కర్నూలు జూన్ 21 ప్రభాతవార్త ప్రతినిధి,:** **ప్రభుత్వానికి ఫిర్యాదులు..!** సాధారణ కాన్పులకు అవకాశం ఉన్నా.. ప్రైవేటు వైద్యశాలలు సిజేరియన్లు చేసి రూ.లక్షలు దండు కుంటున్న వైనంపై ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. దీంతో రాష్ట్ర స్థాయి అధికారులు సీరియస్ అయ్యారు. జిల్లా వ్యాప్తంగా అవసరం లేకపో యినా సిజేరియన్లు చేస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఫలితంగా జిల్లాతో పాటు నియోజకవర్గ పరిధిలోని వందల సంఖ్యలో ఆస్పత్రులకు సగం శాతానికి మించి ఆపరేషన్లు చేస్తున్న ఆస్పత్రులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. జీజీహెచ్ గైనకాలజీ, ఎనస్థీషియా వైద్యులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కూడిన కమిటీ ప్రైవేటు ఆస్పత్రుల్లో తనిఖీ చేసి ఆపరేషన్లు అధికంగా జరుగుతున్నట్టు గుర్తించినట్లు సమాచారం. నిర్ణీత గడువులోగా సరైన సమా ధానం ఇవ్వని ఆస్పత్రులను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. అయితే కేవలం నోటీసులతో సరిపెట్టుకుంటున్నారే తప్ప వాటిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని గర్భిణీ తల్లిదండ్రులు వాపోతున్నారు. సిజేరియన్ కు వేల నుంచి రూ. లక్ష వరకు వసూల్.? ప్రైవేటు ఆస్పత్రుల్లో సాధారణ కాన్పుకు వేల రూపాయలు వరకు వసూలు చేస్తున్నారు. సిజేరియన్ కు వేల రూపాయల నుంచి లక్ష వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గత కొంతకాలంగా ప్రైవేటు ఆస్పత్రుల్లో జరుగుతున్న సిజేరియన్ల సంఖ్యను చూస్తే విషయం చెప్పకుండానే అర్థం అవుతుంది. ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తున్న వారిని సిజేరియన్ల పేరుతో అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఇబ్బంది పడేలా చేస్తున్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోని కర్నూలు బైపాస్ రోడ్డు పక్కనే ఏర్పాటు చేసిన ఓ నర్సింగ్ హోం లో అధికంగా సిజేరియన్ లు చేసి దోపిడి చేస్తున్నట్లు సమాచారం. గత రెండు రోజుల క్రితం బస్టాండు సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు నర్సింగ్ హోం లో వైద్యుల నిర్లక్ష్యం వల్ల ఒకరు మృతి చెందితే ఆ విషయం బయటకు పొక్కనీయకుండా గుట్టు చప్పుడుగా సెటిల్మెంట్ చేసి చేతులు దులుపుకున్నారనే చర్చ జోరుగా సాగుతోంది. ఈ సందర్భాల్లోనే సిజేరియన్లు చేయాల్సి వుంది..! గర్భంలో ఉన్న శిశువు 3.5 కేజీల బరువు దాటి కాన్పు అవ్వడం కష్టంగా ఉంటే.. బాగా పొట్టిగా ఉన్న (4.5 అడుగులకంటే తక్కువ) స్కవ) మహిళలు గర్భం ధరించినప్పుడు వారి తుంటి విశాలంగా ఉండదు కాబట్టి కాన్పు అవడం కష్టమైతే. తల్లి గర్భంలో బిడ్డ ఆరోగ్యం సక్రమంగా లేకపోతే.. ఖిఫీటల్ డిస్ట్ర ట్రెస్‌ఖి ఉన్నట్లు నిర్ధారణైతే.. నెలలు నిండకుండా (కనీసం 36 వారాలు). లేక ఎనిమిది నెలలు నిండకుండా నొప్పులు వస్తే.. తొమ్మిది నెలలు నిండి పదో నెల మొదటి వారంలోకి వచ్చినా నొప్పులు రానప్పుడు.. మాయ గర్భసంచిలో కిందిభాగంలో అతు క్కునప్పుడు రక్తస్రావం తీవ్రంగా అయ్యే అవకాశం కనిపించినప్పుడు.. మాయకు బిడ్డకు మధ్య ఉండే ఖిఅంబెలికల్ కార్డ్‌ఖి యోని ద్వారా బయటకు వచ్చినప్పుడు... తల్లికి హైబీపీ, షుగర్, గుండెజబ్బు, రక్తహీనత ఉన్నప్పుడు.. గర్భంలో కవలలు ఉన్నప్పుడు వారిని తీయడం అసాధ్యం అని భావిస్తే.. గర్భసంచిలో కణితులు, అడ్డగోడలు ఉంటే.. కానీ పై ఏవి పట్టించుకోకుండా కాసుల కోసం కక్కుర్తి పడి ఇష్టారాజ్యంగా సిజేరియన్లు చేసి చేతి నిండా సంపాదించుకొని చేతులు దులుపుకుంటున్నారు. సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి జిల్లాలోని ప్రైవేటు వైద్యశాలలతో పాటు ఎమ్మిగనూరు పట్టణంలో నర్సింగ్ హోం ల నందు ఇష్టారాజ్యంగా సిజేరియన్లు చేసి గర్భిణీల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అంతటా యోగాంధ్ర డే వేడుకలు




కోడుమూరు,జూన్ 21, ప్రభాతవార్త :

11వ అంతర్జాతీయ యోగా డే వేడుకలు కోడుమూరు పట్టణంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ విద్యా సంస్థలతో పాటు జూనియర్,డిగ్రీ కళాశాలల్లో,ఎక్సైజ్ పోలీస్ స్టేషన్,అమడగుంట్లలో వ్యవసాయ అధికారులు యోగాంధ్ర వేడుకలు అహ్లాదకరంగా నిర్వహించారు. అన్ని చోట్ల ఉదయం 7.00 గంటల నుంచి 9.00 గంటల వరకు యోగా గురువులతో విద్యార్థులచే యోగాసనాలను చేయించారు. ఈ యోగా కార్యక్రమాలకు విద్యార్థులంతా భారీ ఎత్తున పాల్గొని యోగా విన్యాసనాలను చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జరిగిన యోగాంధ్ర కార్యక్రమాలను సర్పంచ్ భాగ్యరత్న ప్రారంభించారు. అదే విధంగా స్థానిక కెవిఆర్ జూనియర్ కళాశాల,శ్రీ ధీక్షిత పాఠశాలల్లో యోగా డే వేడుకలు ఎంతో అలరించాయి. నాగార్జున పాఠశాలల్లో యోగా వేడుకలు అదరహో : స్థానిక నాగార్జున విద్యానికేతన్‌లో యోగాంధ్ర వేడుకలు అదరహోలా అనిపించాయి. ఇక్కడ నిర్వహించిన యోగా కార్యక్రమాలకు యోగా మాస్టర్లచే విద్యార్థులకు ఆసక్తి కరమైన ఆసనాలను చేయించడంతో వీటిని చూసేందుకు వచ్చిన చూపరులు ఎంతో శ్రద్దగా వీక్షించారు. యోగా మాస్టర్లు బద్రి,విఠల్‌చే విద్యార్థులకు యోగా వల్ల కలిగే ప్రయోజనాలు,ఉపయోగాలు గురించి విద్యార్థులకు ఉద్బోదించారు. ప్రపంచ యోగా భారతదేశం నుంచే ప్రారంభించ బడిందని విద్యార్థులకు సూచించారు. యోగా కార్యక్రమాలను విద్యార్థులకు చిన్నప్పటి నుంచే అలరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కోడుమూరు ఎస్.ఐ ఎర్రిస్వామి, స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్, నాగార్జున స్కూల్ డైరెక్టర్ ఎద్దుల మహేశ్వరరెడ్డిలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఖాద్రీ అధ్యక్షులు చంద్రమౌళీ, నాగార్జున స్కూల్ డెరక్టర్స్ ప్రధానోపాధ్యాయులు నాగార్జున,ఎద్దుల సత్యారెడ్డి,ఆలయ కమిటి సభ్యులు పెనుమాడ రాజశేఖర్, వేణు, గంగాధర్ ఆచారి, కిశోర్, రంగస్వామి, విజయ్, కట్టెల శ్రీను,రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తిక్కారెడ్డి వర్గీలతో సమావేశమైన టిడిపి మండల పరిశీలకులు..

: గ్రూప్ రాజకీయాలపై ఆరా : పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి - పర్ల శ్రీనివాసులు

పెద్దకడబూరు, జూన్ 21, ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ మండల అబ్జర్వర్ గా కొత్తగా నియమితులైన టిడిపి నేత పర్ల శ్రీనివాసులు ఆదివారం మండల కేంద్రమైన పెద్ద కడబూరులో స్వర్గీయ మాజీ సింగల్ విండో అధ్యక్షులు బాపురం హనుమంత రెడ్డి నివాసంలో టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్క రెడ్డి వర్గాలతో సమావేశమయ్యారు మొదటిసారిగా పెద్దకడూరు మండలానికి వచ్చిన టిడిపి మండల అబ్జర్వర్ పర్ల శ్రీనివాసులను తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంద్రసేనారెడ్డి నీలకంఠ రెడ్డి చిన్నకడబూరు దశరథ రాములు శాలువ పూలమాలతో సన్మానించారు ఈ సందర్భంగా వాటిలో జరుగుతున్న గ్రూప్ రాజకీయాలపై ఆరా తీశారు అందరూ కలిసికట్టుగా ఉండి పార్టీ బలోపేదలను కృషి చేయాలని కోరారు అన్ని గ్రూపులతో సమావేశమై అందర్నీ ఒక తాటిపైకి తెచ్చిన కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మబ్బు ఆంజనేయ కటిక బాబు గుమ్మల రాజేష్ హెచ్ మురవణి చంటి ముచ్చుగిరి దస్తగిరి టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎల్లార్తి స్కీమ్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్వహణ కొరకు భూమిపూజ

హొళగుంద, జూన్ 21, ప్రభాతవార్త:



ప్రజల దాహార్తి తీర్చేటి నీటి నిల్వ కేంద్రం ఎల్లార్తి వాటర్ స్కీమ్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్వహణ కొరకు టెండర్ దక్కించుకున్న తెలుగుదేశం పార్టీ యువనాయకులు చిన్నహ్యాట అశోక్, తెలుగుయువత మాజీ రాష్ట్ర నాయకులు చిన్నహ్యాట శేషగిరి మరియు టిడిపి జిల్లా అధికార ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డిల ఆధ్వర్యంలో టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య, మాజీ కన్వీనర్ దుర్గయ్య, భూమి పూజ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లార్తి స్కీం స్టోరేజ్ ట్యాంక్ గ్రామాల్లో నీటి తలెత్తకుండా చూడడమే తమ వంతు కృషి చేస్తానని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దాసరి సీతయ్య, గాదిలింగ గౌడ్,తిక్కప్ప, మాజీ ఎంపీటీసీ ఎర్రిస్వామి, క్లస్టర్ ఇంచార్జ్ వీరేంద్ర,ఖాదర్ బాష, హెబ్బటం ఉపసర్పంచ్ సవారప్ప, కురువ గోపాల్,నాగయ్య,బోయ కాళప్ప మల్లికార్జున,బుడుగజంగాల లక్ష్మన్న, కురువ మల్లి,గిరి,చిదానంద,టి.యన్. యస్.యఫ్ మల్లి,ఐ.టిడిపి నాగేంద్ర,భాస్కర్, గోవిందు, గంగయ్య, మల్లయ్య మరియు కొగిలతోట, మార్లమడికి, సమ్మతగేరి, పెద్దహ్యాట,ఎల్లార్తి, హుళగుంద తదితర గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజల సమక్షంలో శనివారం టెండరు దారులు ఘనంగా భూమిపూజ నిర్వహించి నిర్వహణ పనులను ప్రారంభించారు.

## బదిలీపై వెళ్తున్న సి ఎస్ ఆర్ ఎమ్

కర్నూల్ హాస్పిటల్, జూన్ 21, ప్రభాతవార్త:



కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సి ఎస్ ఆర్ ఎం ఓ డాక్టర్ బి వెంకటేశ్వర్ లు గత మూడు సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బదిలీలలో భాగంగా డాక్టర్ వెంకటేశ్వర్లు గుంటూరు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు బదిలీ అయ్యారు. శనివారం ఉదయం సి ఎస్ ఆర్ ఎం ఓ ఛాంబర్ లో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి సంయుక్తంగా యూనియన్ నాయకులు సన్మానించడం జరిగినది.ఈ సమావేశానికి శాఖ అధ్యక్షుడు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ బాలు నాయక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంత పెద్ద సమస్య అయినా కానీ తమ దృష్టికి తీసుకువెళ్తే తక్కువ వ్యవధిలోనే ఆ సమస్యలన్నింటిని పరిష్కరించే వారన్నారు. ముఖ్యంగా యూనియన్ తరఫున ఏ చిన్న కార్యకర్త అయినా తమ దగ్గరకు వెళితే ఆప్యాయంగా దగ్గర పిలుచుకొని సమస్యలను క్షుణ్ణంగా వినేవారని గుర్తు చేసుకున్నారు. చివరగా సన్మాన గ్రహీత డాక్టర్ బి వెంకటేశ్వర్లు మాట్లాడితే కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలను, కర్నూలు ప్రజలను మరియు ముఖ్యంగా మీలాంటి ఉత్తమమైన యూనియన్ నాయకులను వదిలి వెళ్ళటం చాలా బాధాకరంగా ఉందన్నారు.అయితే ఉద్యోగరీత్యా ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ అనేది తప్పనిసరని గుర్తు చేసుకున్నారు. మేము గుంటూరు హాస్పిటల్ లో ఉన్నా కానీ, వైద్య పరంగా మీకు ఏమైనా ఇబ్బందులు వచ్చినప్పుడు మమ్ములను కలవాలని , అక్కడి నుండి కూడా మీకు మరియు మీ యూనియన్ కు మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ శాఖ సెక్రెటరీ ఖాజామొద్దీన్,శాఖ ట్రెజరర్ సురేష్, సార్జెంట్ ఉరుకుందయ్యా, లోకేష్, శశి రెడ్డి, నరసింహులు, రాజు, బాలన్న బషీర్, నవీన్, రమేష్, సుశీలమ్మ,సుగుణమ్మ , మంగమ్మ , భాను, శ్రీనివాసులు, సత్యనారాయణ, డేవిడ్, నాగన్న , తులసి, రామ్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన నిర్వాహుకురాలిపై ఎం.ఇవోకు ఫిర్యాదు

కోడుమూరు,జూన్ 21, ప్రభాతవార్త :




స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల మధ్యాహ్న భోజన నిర్వాహుకురాలిపై మండల విద్యాశాఖాధికారి తైమూర్ భాషకు పాఠశాల విద్యాకమిటి చైర్మన్ సాయి శ్రీనివాసులు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంను కోడుమూరు బాలికోన్నత పాఠశాలల్లో నీరుగారుస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థినులకు ప్రభుత్వం ప్రతి రోజు మెను ప్రకారంగా అందించాల్సిన నాణ్యమైన ఆహారం అందించడం లేదన్నారు. ఈ విషయంపై అనేక సార్లు వంట నిర్వాహుకురాలుకు సూచనలిచ్చినా ఖాతరు చేయలేదన్నారు. దీంతో ప్రతి రోజు విద్యార్థినులకు నాసిరకమైన వంట నూనెలు,కుళ్లిన కూరగాయలతో వండిర ఆహారంను తినడం ద్వారా పిల్లలు ఆనారోగ్యాల బారిన పడే పరిస్థితులున్నాయని తెలిపారు. ఈ విషయంపై తగు విచారణ చేసి వంట నిర్వాహుకురాలిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సాయి శ్రీనివాసులు ఎంఇవోతో పాటు స్థానిక తాహాశీల్దార్ నాగరాజు,ఎంపిడివో ఎసి రాముదులకు కూడా వినతి పత్రాలను అందజేశారు.

## ఆరోగ్యకర జీవనం.. "యోగా"తో సౌభాగ్యం!

: ప్రజావగాహనకే అంతర్జాతీయ యోగా దినోత్సవం.. : ఖివ్యాయామవిద్యఖితో గ్రామంలో ప్రతి ఒక్కరికి ఉత్సాహం రావాలి!.. - సర్పంచ్ ఆర్భట్ల

హుళగుంద, జూన్ 21, ప్రభాతవార్త :



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం రాష్ట్రవ్యాప్తంగా లక్ష ప్రదేశాల్లో ప్రజలు సామూహికంగా యోగాసనాలు వేసేలా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. యోగ పట్ల అత్యంత ఆసక్తి కలిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి నాలుగేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత చంద్రబాబు తిరిగి చేరుకోవడం కూడా దీనికి కారణం కావచ్చు సంపూర్ణ ఆరోగ్యానికి ఖర్చు లేని మందు.. మానసిక వికాస సిద్ధి.. శరీరం మనసు మధ్య సమతుల్య సాధనకు సహాయపడేది యోగ ఒక్కటే అనే నినాదం మారుమోగుతోంది.హుళగుంద మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో యోగ కార్యక్రమాలు నిర్వహించారు.స్థానిక మండలం పరిధిలోని గజ్జహళ్లి గ్రామంలో శనివారం యోగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో హై స్కూల్, ఏం పి యు పి స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,ఆసుపత్రి సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, గ్రామపంచాయతీ సెక్రెటరీ రంగస్వామి, గ్రామ సర్పంచ్ ఆర్భట్ల నాగమ్మ ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది. తదనంతరం ఆరబట్ల నాగమ్మ మాట్లాడుతూ... యోగ ఒక ప్రాచీన భారతీయ జీవన విధానం.. దీని ద్వారా శరీరం మనసు మెదడును పూర్తిగా ఆరోగ్యంగా ఉంచవచ్చు తద్వారా గ్రామంలో ఉండే ప్రతి ఒక్కరు యోగాసనం వేయడం వల్ల ఆరోగ్యకరంగా ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## గోనెగండ్లలో మళ్లీ ద్విచక్రవాహనాల దొంగతనాలు

- రెండు రోజులలో రెండు బైక్‌లు దొంగతనం - పట్టపగలే దర్జాగా దొంగతనాలు

గోనెగండ్ల, జూన్, 21,ప్రభాతవార్త:






మండల కేంద్రమైన గోనెగండ్లలో ద్విచక్రవాహనల దొంగతనాలు రెండు రోజులుగా మళ్లీ జరుగుతున్నాయి.శుక్రవారం ఉదయం గోనెగండ్ల బస్టాండ్ సమీపంలోని తన బందువుల ఇంటి ముందు కౌలుట్లయ్యనాయుడు తన పల్సర్ బండిని (ఏపీ 39 జేజెడ్ 4837) ఉంచాడు. అరగంట లోపు బస్టాండ్ దగ్గర తన స్వంతపని ముగించుకోని వచ్చి చూసేలోపు తన ద్విచక్రవాహనంను దొంగలించారు.అలాగే గురువారం ఉదయం గంజమల్లి క్రాస్‌రోడ్డు సమీపంలో ఉన్న సిమెంట్ అంగడి దగ్గర నిలిచిన మరో పల్సర్ బండిని కూడా గుర్తు తెలియని దొంగలు దొంగలిచుకుపోయారు.ఈ దొంగతనాలు అన్ని పట్టపగలే జరుగుతుండటం గమనార్హం .గత రెండు రోజుల క్రితం పెద్దమరివీడు కు చెందిన కురువ వెంకటేశ్‌ను జిల్లాలో జరుగుతున్న పలు ద్విచక్రవాహనాల దొంగగా గుర్తించి పెద్దమరివీడు గ్రామ సమీపంలో పోలీసులు కాపు కాచి అరెస్టు చేసి తాను దొంగలించిన 30 ద్విచక్రవాహానలను సీఐ విజయభాస్కర్ తన సిబ్బందితో స్వాధీనం చేసుకున్నారు.ఇక ఈ ప్రాంతంలో ద్విచక్రవహనాల దొంగల బెడద తగ్గిందని ప్రజలు అనుకునే లోపే మండల కేంద్రమైన గోనెగండ్లలో రెండు రోజులుగా వరస దొంగతనాలు జరగడంతో ప్రజలు,పోలీసులు ఉలిక్కిపడాలిక్సన పరస్థితి ఏర్పడింది.శుక్రవారం జరిగి పల్సర్ దొంగతనం ను ఇద్దరు వ్యక్తులు చేసినట్లు వారు దొంగిలించిన బండిని ఎమ్మిగనూరు వైపు తీసుకువెళ్లినట్లు బస్టాండ్‌లో ఉన్న ప్రవేట్ వ్యక్తి సీసీ కెమెరాలో రికార్డు అయింది.ద్విచక్రవాహనాల దొంగలపై పోలీసులు ఎలాంటి గట్టి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.అయితే పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే.

## ఘనంగా ఎస్ డి పి ఐ పార్టీ 17వ ఆవిర్భవ దినోత్సవం

హుళగుంద ,జూన్, 21,ప్రభాతవార్త:



హుళగుంద మండల స్థానిక బస్టాండ్ సర్కిల్ నందు ఎస్ డి పి ఐ సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా 17వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్ డి పి ఐ ఆలూరు అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ హమీద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పతాకన్ని ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం అధ్యక్షులు హమీద్ మాట్లాడుతూ ఎస్ డి పి ఐ గత 16 సంవత్సరాలుగా పార్టీ గళం లేని వారికి గళం కావాలన్న ఆశయంతో స్థాపించబడింది ఆకిలి నుండి స్వేచ్ఛ భయం నుండి స్వేచ్ఛ అనే నినాదంతో అన్ని వర్గాలకు ఆకలి భయాలను దూరం చేసే విధంగా పేద బడుగు బలహీన వర్గాలకు మద్దతుగా వాళ్ల యొక్క ఆశయ సాధనలకు నిరంతరం కృషి చేస్తూ 16 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేసిందని తెలిపారు నేడు 17వ ఆవిర్భవ దినోత్సవం జరుపుకుంటుందని తెలిపారు ఇది స్వేచ్ఛ సమానత్వం ధర్మ నిరుపేక్షతకు మద్దతుగా కొనసాగిన ఒక ప్రయాణం అన్నారు. అంతేకాకుండా మనం చూస్తున్నట్లయితే ప్రధాని నరేంద్ర మోది పాలనలో ప్రజాస్వామ్యం రూపకల్పన మాత్రమే మిగిలిందన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడే వారిని కేంద్ర సంస్థలు ద్వారా వారిని వేధించడం జరుగుతుందన్నారు మా జాతీయ అధ్యక్షులు ఎం కె ఫైజి జైలులో ఉన్నారు ఆయన చేసిన తప్పు ఏమిటంటే నిజాలను నిర్భయంగా చెప్పడం అని అన్నారు. ఇలాంటి రాజకీయాలు కు విరుద్ధంగా మన రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడానికి పూర్తిస్థాయిలో కృషి చేయాలని కార్యకర్తలకు సందేశం ఇచ్చారు. ఈ సమావేశంలో ఆలూరు అసెంబ్లీ ఉపాధ్యక్షులు కె సలామ్ .ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహమాన్. కార్యదర్శి హాఫీజ్. కోశాధికారి అల్లా బకాష్ .కార్యవర్గ సభ్యులు కె.భాష హరూన్ అస్లాం నాయకులు , కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ బుట్టారేణుక జన్మదిన వేడుకలు

నందవరం, జూన్ 21, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన నందరంలో మాజీ ఎంపీ వైఎస్సార్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జీ బుట్టా రేణుక 53వ జన్మదిన వేడుకలు నందవరం మండల కన్వీనర్ జె శివారెడ్డి గౌడ్ ముగతి వీరుపాక్షిరెడ్డి హాలహర్వి రామకోటేశ్వర్‌రెడ్డిలు ఘనంగా నిర్వహించారు. ముందుగా బుట్టా రేణుక జన్మదిన వేడుకలను పురస్కరించుకొని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్‌చేసి సంబరాలుచేసుకున్నారు. ఎమ్మిగనూరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీమతి బుట్టా రేణుక జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ బుట్టా రేణుక సేవా తపనతో ముందుగువేసే నాయకురాలు సామాజిక న్యాయంపై స్థిరమైన నమ్మకంతో పేదలకు అండగా నిలిచే మానవతా మూర్తి అని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు యోగాను భాగం చేసుకోవాలి

చాగలమర్రి, జూన్ 21, ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరు జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద నాయకులు, అధికారులు, సిబ్బంది యోగా కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండలంలోని అన్ని సచివాలయాల వద్ద ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రైవేటు పాఠశాలల్లో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాను నిర్వహించారు. యోగా కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి

- జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

గడివేముల, జూన్21, ప్రభాతవార్త;



ప్రతిఒక్కరూ మానసిక ఒత్తిడి తగ్గించుకోవడానికి యోగా చేయాలని దేశం సత్యనారాయణరెడ్డి, ఎంపీడీఓ వాసుదేవగుప్తా, జేఎస్‌డబ్ల్యూ డిప్యూటీ మేనేజర్ వంశీకృష్ణ, సీఎస్ఆర్ హెడ్ రవికుమార్, పాఠశాల హెచ్‌ఎం విక్టర్ ఇమ్మానియేల్ పిలుపునిచ్చారు. శనివారం జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గడివేముల హైస్కూల్‌లో యోగాసనాలు వేశారు. ఇందులో భాగంగా విద్యార్థులతోయోగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా, ధ్యానం చేయాలని సూచించారు. అలా ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా యోగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, సచివాలయ సిబ్బంది, జేఎస్‌డబ్ల్యూ సీఎస్ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## హాలహర్వి ఎస్ఐగా మారుతి

- శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తా - ఎస్ఐ మారుతి

హాలహర్వి, జూన్21, ప్రభాతవార్త;



హాలహర్వి ఎస్ఐగా మారుతి శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో హాలహర్వి ఎస్ఐగా పనిచేస్తున్న చంద్ర కర్నూలుకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో కర్నూలు వీఆర్‌లో ఉన్న మారుతిని హాలహర్వి ఎస్ఐగా జిల్లాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మారుతి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

- జిల్లా రెండో అదనపు జడ్జి పి.జె.సుధ - ఆదోనిలో ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



ఆదోనిలీగల్, జూన్21, ప్రభాతవార్త; ప్రతిఒక్కరూ మానసిక ఒత్తిడి తగ్గించుకోవడానికి యోగా చేయాలని, యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం అలవడుతుందని జిల్లా రెండో అదనపు జడ్జి పి.జె.సుధ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ద్వారకా ఫంక్షన్ హాలులో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జిలు, న్యాయవాదులు, కోర్టు సిబ్బందితో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా, ధ్యానం చేయాలని సూచించారు. అలా ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా యోగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ, జడ్జీలు అర్చన, ఎం.ఎల్.సుభాష్, శ్రీవల్లి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీరాములు, జనరల్ సెక్రటరీ జీవన్‌సింగ్, న్యాయవదులు, కోర్టు సిబ్బంది, యోగా మాస్టర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

- జిల్లా పర్యాటక అధికారి విజయ - దేవనకొండలో ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

దేవనకొండ, జూన్21, ప్రభాతవార్త;



ప్రతిఒక్కరూ మానసిక ఒత్తిడి తగ్గించుకోవడానికి యోగా చేయాలని, యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం అలవడుతుందని జిల్లా పర్యాటక అధికారి విజయ పిలుపునిచ్చారు. శనివారం దేవనకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయాశాఖల ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా, ధ్యానం చేయాలని సూచించారు. అలా ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా యోగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమణరావు, తహసీల్దార్ రామాంజనేయులు, ఎంఈఓలు తిమ్మారెడ్డి, విజయనిర్మల దేవి, సీఐ వంశీనాథ్, యోగా నోడల్ అధికారి శ్రీనివాసులు, లెక్చరర్ రాఆంజనేయులు, ఏఓ ఉషారాణి, ఏపీఓ రాజానాయక్, ఏపీఎం నరసన్న, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, యోగా శిక్షకులు, ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాలో పాల్గొన్న మహిళలు

కొలిమిగుండ్ల, జూన్ 21, ప్రభాతవార్త:



కొలిమిగుండ్ల మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో యోగా డే సందర్భంగా విద్యార్థులు యోగా కార్యక్రమాని ్న నిర్వహించారు. మండల పరిధిలోని బందార్లపల్లె గ్రామంలో గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని మహిళలు, పురుషులు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ టిడిపి నాయకుడు యాతం కళ్యాణ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సచివాలయ అవరణలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో యాతం చంద్రహాస్‌రెడ్డి, రాఘవ వీరాంజి, చాకలి శేఖర్, హర్షవర్ధన్‌రెడ్డి, చాకలి శివ, బందార్లపల్లె గ్రామసచివాలయ అధికారులు విఆర్వో రవితేజ, పంచాయితీ కార్యదర్శి పుల్లయ్య,వేల్ఫేర్ మధు, డిజిటల్ అసిస్టెంట్ రవికుమార్, ఇంజనీర్ అసిస్టెంట్ గణేష్, సర్వేర్ సుధాకర్, మహిళా పోలీస్ విజయలక్ష్మి, ధన లక్ష్మి, జోస్న, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

## నాన్న నిస్వార్థపు వ్యక్తి



కర్నూలు విద్య, జూన్ 21, ప్రభాతవార్త:

పిల్లల భవిష్యత్తు కోసం తపన పడే నిస్వార్థపు వ్యక్తి నాన్న అని క్లస్టర్ ప్రిన్సిపాల్ అన్వర్ బాష అన్నారు. అంతర్జాతీయ నాన్నల దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక మాధవ నగర్‌లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ అధ్యక్షతన నాన్నలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా అన్వర్ బాష మాట్లాడుతూ తన బిడ్డల ఎదుగుదలను మురిసిపోతాడు, పిల్లలు ఏదైన సాధిస్తే చిన్నపిలాడిలా సంబరపడే నాన్న కోసం ఏడాదిలో ఒక్కసారైనా గౌరవించడం మన బాధ్యతగా భావించాలన్నారు. అనంతరం పిల్లలు, నాన్నలు ఇద్దరికి ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి క్లస్టర్ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరీ, రాధలు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

తుగ్గలి,జూన్ 21,ప్రభాతవార్త:



మండల తహసిల్దార్‌గా నూతనంగా భాధ్యతలు చేపట్టిన రవి, డిప్యూటి తహసిల్దార్ సుదర్శన్ లను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగలు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు తుగ్గలి మండలంలోని రెవెన్యూకుఉ సంభంధించిన సమస్యలపైన ప్రత్యేక దృష్టి పెట్టి త్వరితగతిన సమస్యలను పరిష్కారించి మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సహకరించాలని వారు కోరారు. రంగస్వామి, ఆచారి, వడ్డే రంగ స్వామి, ఎమ్మార్పీఎస్ నాయకకులలు లింగనేనిదొడ్డి రామాంజనేయులు, మద్దిలేటి ఉధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైలును తనిఖీ చేసిన జిల్లా రెండో అదనపు జడ్జి

- ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి - జడ్జి పి.జె.సుధ

ఆదోనిలీగల్, జూన్21, ప్రభాతవార్త;



ఆదోని పట్టణంలోని సబ్‌జైలును శనివారం జిల్లా రెండో అదనపు జడ్జి పి.జె.సుధ సందర్శించారు. ఖైదీల వివరాలను, వారికి అందుతున్న సేవలపై జైలు సూపరింటెండెంట్ నజీర్‌అహ్మద్‌ను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు ఉచిత న్యాయసేవల గురించి వివరించారు. ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. క్షణికావేశంలో జైలుకు వచ్చి ఉంటారని, ఇకనైనా మంచి నడవడికను నడుచుకోవాలన్నారు. అనంతరం ఖైదీల హాజరు పట్టికను పరిశీలించారు. ఖైదీలకు ఏదైనా సమస్య వస్తే సంబంధిత మండల న్యాయ సేవాధికార సంస్థ వారిని సంప్రదించాలని సూచించారు. జడ్జి వెంట జైలు అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవం

ఆళ్లగడ్డ, జూన్ 21, ప్రభాతవార్త:

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం ఆళ్లగడ్డ కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లో హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.సుజాత ఆధ్వర్యంలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా యోగాసనాలు వేసి తరుపరి హాస్పిటల్, అవరణలో మొక్కలు నాటారు. అనంతరం సూపరింటెండెంట్ డా.సుజాత మాట్లాడుతూ యోగా తమ దైనందిన జీవితంలో ప్రతిఒక్కరు భాగం చేసుకోవాలన్నారు. యోగా శరీరం,మనసు మధ్య సంపూర్ణ సమతుల్యతను సాధించడంలో సహాయపడుతుందని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్స్ జప్రుల్లా, చంద్రశేఖర్‌రెడ్డి, రాజ్యలక్ష్మీ, హెడ్‌నర్సు గీతాకుమారి, స్టాఫ్ నర్సులు, లెబ్రటరీ సిబ్బంది, ఫార్మసిస్టు జ్యోతిరాణి, ఆఫీసు సిబ్బంది, శానిటేషన్ అండ్ సెక్యూరిటి సిబ్బంది పాల్గొన్నారు.

## ఐసీడీఎస్ కార్యాలయానికి అద్దె వాహనం కావలెను

ఆలూరు, జూన్21, ప్రభాతవార్త;

ఆలూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయానికి అద్దె ప్రాతిపదికన వాహనం ఏర్పాటుకు కొటేషన్ అందించాలని సీడీపీఓ కె.నరసమ్మ శనివారం ఒక ప్రకటన ద్వారా కోరారు. వాహనం గలవారు ఎవరైనా వాహనం ఆర్‌సీ బుక్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్‌తో కొటేషన్‌ను ఈనెల 25వ తేదీలోగా కార్యాలయంలో అందజేయాలన్నారు. కొటేషన్‌ను ఉన్నతాధికారులకు పంపి అద్దె వాహనం ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## యోగా సాధనలో సంపూర్ణ ఆరోగ్యం

కొత్తపల్లె, జూన్ 21, ప్రభాతవార్త: యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని తహశీల్దార్ ఉమా రాణి అన్నారు. శనివారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజు యోగా సాధన చేయడం వల్ల మీ మానసిక స్థితిని తక్షణమే మేరుగుపరుస్తుందని ఇది మీ శరీరానికి రిఫ్రెష్ శక్తిని ఇస్తుంది. రోజు యోగా చేయడం వల్ల శరీరంలో రక్తప్రసరణ మెరుగుపడుతుంది. ఇది శరీరంలో యాక్సిజనేషన్‌ను ఎనబుల్ చేస్తుంది. దీనికారణంగా శరీరం శాంతించడంతో రక్తపోటులో ఘనీయమైన తగ్గింపు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడిఓ మేరి, డిప్యూటి తహశీల్దార్ పెద్దన, అరుణ గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి మండలంలో 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం

– ధ్యానకేంద్రంలో యోగ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు.

– కెజిబివిలో యోగ ఆసనాలు వేసిన డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లుతో మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్.

**వెల్దుర్తి, జూన్21, ప్రభాతవార్త:**
వెల్దుర్తి మండలంలోని వెల్దుర్తితో పాటు అన్ని గ్రామపంచాయతీల్లో శనివారం జిలా ్ల,మండల అధికారులు,జిల్లా,మండల తెదేపా నాయకులు 11వఅంతర్జాతీయ యోగ దినోత్సవం జరుపు కున్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తి ధ్యాన కేంద్రంలో జిల్లాతెదేపా నాయకులు సుబ్బ రాయుడు, మండల తెలుగుయువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్, ఎంపిడిఓ సుహాసినమ్మ, హోమియో ప్రతి వైద్యురాలు డాక్టర్.భారతి,యోగ ట్రైనర్స్, జ్యోతిరావుపూలే ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగ ఆసనాలు వేశారు. ఈ సందర్బంగా యోగ చేయడంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని డాక్టర్. భారతి అన్నారు. ప్రతి ఒక్కరు యోగ చేయాలని సూచించారు.




– కజిబివిలో యోగ కార్యక్రమం...

వెల్దుర్తి పట్టణ సమీపంలోని కెజిబివి పాఠశాలలో శనివారం 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ షాకీరాబేగం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ సుహాసినమ్మ,మాజీ ఎంపిపి, తెదేపా సీనియర్ నాయకులు యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్, హోమియోపతి వైద్యులు డాక్టర్.భారతి హాజరై యోగ ఆసనాలు వేశారు. యోగ చేయడంతో మానసిక ప్రశాంతత దొరుకుతుందన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్య క్రమంలో కెజిబివి పాఠశాల అధ్యాపకులు,




విద్యార్థినీలు, వెల్దుర్తి గ్రామపంచాయతీ ఇఒ లక్ష్మీనాథ్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

– సూదేపల్లిలో యోగ దినోత్సవ వేడుకలు...

మండల పరిధిలోని సూదేపల్లి గ్రామ సచివాలయం వద్ద తెదేపా నాయకులు,అధికారులు యోగ దినోత్సవాన్ని జరుపుకున్నారు. గుంటుపల్లి తెదేపా నాయకులు ఈదుల వెంకటరాముడు, సూదేపల్లి తెదేపా నాయకులు జయరాముడు, రామ చంద్రుడు, రాజశేఖర్, సచివాలయం సిబ్బంది పాల్గొ ్ని యోగ చేశారు. ఆసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యం పదిలం

**క్రిష్ణగిరి, జూన్21, ప్రభాతవార్త:**

యోగాతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆలంకొండ యస్.కె నబిసాహెబ్, మండల టి.డి.పి అధ్యక్షుడు కటారు కొండ మర్రిశ్రీరామలు, కార్యదర్శి గురుస్వామి, తెలుగుయువత అధ్యక్షులు రఫీ అన్నారు. శనివారం యోగాం ద్ర కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా కార్యక్రమం ను యం.పి.డి.ఓ మెహన్‌కుమార్,తహసీల్దార్ ప్రకాశ్‌బాబు అధ్వర్యంలో యోగాసానాలు చేయించారు.యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునన్నారు. మానసిక ఆరోగ్య ంను మెరుగుపరుస్తుందన్నారు.ముఖ్యంగా శ్వాసలో ధ్యాసను కల్పిస్తుంది.ఎన్నో సంవత్సరాల నుంచి మనదేశంలో ఉందన్నారు.యోగాను అలవాటు చేసుకుంటే పరిపూర్ణ జీవన సార విధానంను ఆరోగ్యంను కాపాడుకోవచ్చునన్నారు. యోగాతో భక్తియోగం, రాజయోగం, కర్మయోగం, జానయోగం ఉన్నాయి.దీనివలన మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు.నాడీ వ్యవస్థను సక్రమంగా పనిచేసేలా చేస్తుంది. ఒత్తిడి తగ్గుమొఖం పడుతుంది.ప్రాణాయాణం వలన మొదడు రక్తప్రసరణ సక్రమంగా జరుగుతుంది.ఇన్ని ఉపయోగాలున్న యోగాను ప్రతి ఒక్కరు జీవితంలో భాగం చేసుకోవాలి వక్తలు తెలిపారు.ఈ యోగా కార్యక్రమంలో యం.ఇ.ఓ సునంద,ఏ.ఓ రామస్వామి,పాఠశాల ఉపాధ్యాయులు, అన్ని శాఖల అధికారులు పాల్గోన్నారు.ఈ కార్యక్రమంను అన్ని ప్రభుత్వ పాఠశాలలో, కార్యలయాలలో నిర్వహించినట్లు యం.పి.డి.ఓ పెర్కోన్నారు.

## యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదు జీవన విధానం

: యోగా మనిషి ఆరోగ్యానికి దివ్య ఔషధం

**వెలుగోడు, జూన్ 21, ప్రభాతవార్తః**

వెలుగోడు పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 11వ ప్రపంచ యోగా దినోత ్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కార్య క్రమంలో స్పెషల్ అఫీసర్ నంద్యాల డిఎఫ్ఓ నాగ మల్లేశ్వరీ, తహశీల్దార్ శ్రీనివాసులు గౌడ్, ఎంపీడిఓ మధు సూధన్‌రెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, సర ్పంచ్ వేల్పుల జయపాల్, టిడిపి మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం, పట్టణ అధ్యక్షులు మోమిన్ రసూల్ పాల్గొని మాట్లాడుతూ యోగా కేవలం వ్యాయామం కాదని జీవన విధానం అన్నారు. యోగా మన సంస్కృతి, మన సంపద అని శారీరక, మానసిక ఒత్తిడి తగ్గించే రాజమార్గం అన్నారు. ప్రజలందరు యోగా మహాభాగ్యంగా ఆరోగ్య మార్గంగా ఎంచుకొని ప్రతిరోజు అచరించాలన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్, పట్టణ ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు, మండలస్థాయి అధికారులు, సిబ్బంది, ఉపాధి హామి కూలీలు, హెచ్ఎం సత్యనారాయణ హేడ్గే, ఇంచార్జ్ హెచ్ఎం మోహినుద్దిన్, రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈఓఆర్డి మురారీ, వెలుగోడు మేజర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి నరేంద్ర ఈకార్యక్రమాన్ని అర్గనైజింగ్ చేశారు. అదేవిధంగా పట్టణంలోని ద్వారాక నగర్ పాఠశాలలో మండల విద్యాధికారి బ్రహ్మంనాయక్, హెచ్ఎం శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్థానిక లిటిల్ ఏంజెల్స్ ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ డాక్టర్ ఎంఎఫ్ ఇమ్మానియేల్, ఏవో ప్రశాంత ఆధ్వర్యంలో మోడల్‌స్కూల్ స్కూల్లో ప్రిన్సిపాల్ నళిని ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాలు నిర్వహించారు.

## దివ్యాంగుల ఉపకరణాల ప్రత్యేక వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోండి

**నంద్యాల టెక్కె, 21 జూన్, ప్రభాతవార్త:**
నంద్యాల పట్టణంలోని ఎన్టీఆర్ మున్సిపల్ టౌన్‌హాలులో ఈనెల 26వ తేది గురువారం ఏర్పాటు చేస్తున్న దివ్యాంగుల ఉపకరణాల ప్రత్యేక వైద్యశిబిరంను సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ, అధ్యక్ష కార్యదర్శులు ఎంపీవీ.రమణయ్య, రామలింగం విజ్ఞప్తి చేశారు. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి చొరవతో ఏడిపిసిలో భాగంగా భారత కృత్రిమ అవయవాల తయారీ కార్పొరేషన్ అలిమ్ కో సహకారంతో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా ఏడీ ఫాతిమా నిర్వహణలో ఈశిబిరం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. 26వ తేది గురువారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించే శిబిరంలో దివ్యాంగులు, వృద్ధులను పరీక్షించి అవసరమైన వారికి బ్యాటరీతో నడిచే మూడుచక్రాల సైకిళ్లు, చక్రాల కుర్చీలు, చంక కర్రలు, వినికిడి యంత్రాలు, అంధుల చేతికర్రలు ఉచితంగా అందించడానికి ఎంపిక చేసి పరికాలు తయారైన తర్వాత ఎంపికైన వారికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈశిబిరానికి హాజరయ్యే వారు సదరం ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, కుల ధృవీకరణ పత్రం, వికలత్వం కనిపించే మూడు ఫోటోలు, స్వావలంబన కార్డులు తీసుకురావాలని తెలిపారు. అలాగే ఈనెల 28వ తేదిన నందికొట్కూరులో, జూలై 1వ తేదిన ఆళ్లగడ్డలో, 4న ఆత్మకూరులో, 8న బనగానపల్లెలో, 11న డోన్‌లో, 15వ తేదిన పాణ్యంలో ఈశిబిరాలను నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని దివా ్యంగులు, వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## యోగా.. ఒక జీవన సాఫల్యం..

– ఆరోగ్యం, ఏకాగ్రత పెంచడంలో యోగ కీలకం.. – ఘనంగా యోగా దినోత్సవం వేడుకలు..

**కోసిగి, జూన్ 21, ప్రభాతవార్త:**

శరీర అంతర్బాహ్య ఆరోగ్యం కోసం ప్రపంచ వ్యాప్తంగా యోగ సాధన కొనసాగుతున్నట్లు యోగా నిపుణులు తెలుపుతున్నారు..ముఖ్యంగా యోగా సాధనవలన సమకూరే మంచి ఫలితాలను ప్రజలకు తెలియజేయడమే యోగ దినోత్సవమని పలువురు పేర్కొన్నారు.. శనివారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్బంగా కోసిగిలో పలుచోట్ల, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలలో యోగా డేను ఘనంగా నిర్వహించారు.. విశాఖలో ప్రధానిమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబుల నేతృత్వం ఉదయం 7 గంటల నుండి ప్రారంభమైన సందర్బంగా పలుచోట్ల ఈ యోగ కసరత్తును నిర్వహించారు. యోగ అనేది మనిషిలోని అంతర్లీనంగా ఉండే శక్తిని సమతుల్యమైన పద్దతిలో మెరుగుపరచుకోవడానికి ఉపకరించే ఒక క్రమశిక్షణ వంటిదని పలువురుతెలిపారు..కీలకమైన స్వయం అనుభూతిని సాధించుకోవడానికి ఇది ఒక మార్గాన్ని చూపిస్తుందనా ్నరు. నిరంతర ఒత్తిడి కారణంగా మనశాంతి లోపించడం,బిపి, సుగర్ వంటి వ్యాధుల బారిన పడడం జరుగుతున్న నేపథ్యంలో ఈ



యోగ మంచి మందుగా పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా ఆరోగ్యం అనే పదానికిజీవితంలో అవకాశం లేకుండా పోతుందని, స్థిరమైన మానసిక, శారీరక, సంతులస్థితే ఆరోగ్యమని ఆధునిక సైన్స్ నిర్వచిస్తోందని వివరించారు. ఆధునిక జీవనంలో ఇవన్నీ లోపిస్తున్నందునే వీటని ్నింటికీ సమాధానంగా యోగ ప్రాముఖ్యత సంతరించుకుందని, నేటి తరంలో జిమ్‌లు రోడుకొక్కటివెలుస్తున్నా యోగకు మాత్రం నానాటికి ఆదరణ పెరుగుతున్నట్లు చెప్పారు..అందుకే ప్రతి రోజు యోగాను చేయాలని సూచించారు. ఈ సందర్భంగాకోసిగి మండలంలోని ప్రతి పాఠశాల, ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలలో యోగను నిర్వహించారు.

## అభివృద్ధి పనులకు ప్రజలు సహాకరించాలి

–మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్

**వెల్దుర్తి, జూన్21 ,ప్రభాతవార్త:**

వెల్దుర్తి పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిపనులకు ప్రజలు సహాకరించాలని తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ అన్నారు. పట్టణంలోని ఎస్సీ కాలనీలో శనివారం ఆయన పర్యటించి ప్రజలతో మాట్లాడారు. డ్రైనేజీలు, సిసి రోడ్లు నిర్మించేందుకు ఇంటి ముందర ఉన్న వాటిని స్వచ్ఛందంగా తొలగించుకోవాలని సూచించారు.దీంతో మీ ఇంటి వద్ద వేస్తున్న సిసి రోడ్లు, డ్రైనేజి నిర్మాణాలకు ఆటంకం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మేజర్ గ్రామపంచాయతీ ఇఒ లక్ష్మీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పిల్లలకు తల్లికి వందనం ఇవ్వాలి

**నందికొట్కూరు, జూన్ 21, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో అంగన్వాడీలు అందరు పేద కుటుంబాలకు చెందిన వారేనని ప్రభుత్వ సంక్షేమ పథకాలు,తల్లికి వందనం అమలు చేయాలని అలాగే ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, మనీ వర్కర్లకు జీవో ఇవ్వాలని, వేతనాలు పెంచాలని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు పి.మదార్‌బీ, ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ డిమాండ్ చేశారు. శనివారం సమస్యల సాధనకై ఈ నెల 23న జిల్ల కలెక్టరేట్‌ల వద్ద చేపట్టే ధర్నాకు వెళుతున్నట్టుగా వినతి పత్రాన్ని సిడిపివో మంగవల్లికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు అనేక సేవలు అంధిస్తున్నారని కావున పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ప్రభుత్వం చేపట్టే అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు కోరారు. రేషన్‌కార్డులు, పెన్స్‌న్ కొరకు వెళితే ప్రభుత్వ ఉద్యోగులు అని తిరస్కారిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఫోన్ల ద్వారా నెట్ అందక అంగన్వాడీ వర్కర్స్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పనులు వేగవంతంగా చేసేందుకు ట్యాబ్‌లు అందజేయాలన్నారు. ఈ నెల 23వ తేదీన అంగన్వాడీ వర్కర్స్ ధర్నాలో పాల్గొంటారని ఆయాలు విధులలో ఉంటారని వారు తెలిపారు.

## యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

: ప్రతి ఒక్కరికి యోగ జీవితంలో భాగం కావాలి : ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు


**చిప్పగిరి, జూన్ ,21, ప్రభాతవార్త:** యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని , జీవితంలో యోగ భాగం కావాలని జిల్లా జడ్పిటిసి ల సంఘం మాజీ అధ్యక్షుడు, టిడిపి సీనియర్ నాయకుడు, కర్నూల్ నియోజకవర్గ (అబ్జర్వర్) ఏరూరు మీనాక్షి నాయుడు, చిప్పగిరి ఎంపీటీసీ సభ్యురాలు ఎల్లంకి రజని, గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులు అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన చిప్పగిరి బోగలింగేశ్వర చెన్నకేశ్వర దేవాలయం ముందు, మండలం ప్రత్యేక అధికారి (స్పెషల్ ఆఫీసర్) వినుకొండ రంగనాథ బాబు ఆధ్వర్యంలో ఘనంగా యోగా అంతర్జాతీయ దినోత్సవాన్ని నిర్వహించి, అధికారులు గ్రామస్తులతో కలిసి, యోగ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు, జిల్లా మాజీ జడ్పిటిసిల సంఘం అధ్యక్షుడు ఏరూరు మీనాక్షి నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రధాని నరేంద్ర మోడి ఆధ్వరంలో విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడం రాష్టానికి గర్వకారణమన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ప్రజలలో స్ఫూర్తి నింపేదుకై చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విశాఖలో నిర్వహించారన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు దైనందిన జీవితంలో యోగాసన సాధన చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు అంతర్జాతీయ యోగా దినోత్స వంలో పాల్గొన్న వారికి ధన్యవాదాలు తెలియచేసారు. మండలంలోని నేమకల్లు లో ఈఓపిఆర్డి బాలన్న, చిప్పగిరి లో పంచాయతీ కార్యదర్శి ప్రమీల ఆధ్వర్యంలో, బేల్డోనలో పంచాయతీ కార్యదర్శి సురేంద్ర, ఆధ్వర్యంలో, యోగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనార్ధన స్వామి, బోగేష్ స్వామి, కొండ గోవిందప్ప, ఏరూరు మిరపకాయల చంద్ర, మాజీ ఎంపీటీసీ నరసింహులు, బేల్డోన గోవిందు,ఎంపీడీవో అల్లా బకాష్, తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్, రెవెన్యూ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, గ్రామస్తులు, సమైక్య సంఘ సభ్యులు, ఉపాధి కూలీలు, పాల్గొన్నారు.

## రుద్రవరం ఆదర్శపాఠశాలలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

**రుద్రవరం, జూన్ 21, ప్రభాతవార్త:**

రుద్రవరం ఆదర్శపాఠశాల, కళాశాల నందు శనివారం పిడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ సంగెపునాగేశ్వరరావు అధ్యక్షతన శనివారం యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్కూల్ చైర్మన్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసాద్ మాట్లాడుతూ చదువులో, ఇంటిలో ప్రశాంతతను పెంపొందించడానికి యోగా ఉపయోగపడుతుందన్నారు. యోగాను జీవితంలో ఒక భాగం చేసుకుందామని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత ్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు. ప్రపంచంలో కోట్లాది మంది ప్రజలు యోగా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడం పట్ల ఆయన హర్షం వ ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యోగాదినోత్సవం సందర్భంగా యోగా మన శరీరం, ఆత్మ రెండింటిపై పనిచేస్తుందని తెలిపారు. అలాంటి యోగాను మన జీవితంలో ఒక భాగంగా చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రతిరోజు కాసేపు యోగా చేద్దామని సూచించారు. యోగాపై పిడి శ్రీనివాసులు శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేల్ఫేర్ ఆఫీసర్, ఉపాధ్యాయబందం, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత పోరును జయప్రదం చేయండి

**నందికొట్కూరు, జూన్ 21, ప్రభాతవార్త:**

ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యాయని యువత తగిన బుద్ధి చెప్పేందు కు సిద్దమయ్యారని వైసిపి రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి,నియోజకవర్గం యువ జన విభాగం అధ్యక్షులు మాదూరిగౌడ్ పిలుపు నిచ్చారు. శనివారం స్తానిక కార్యాలయంలో వైకాపా అధ్య క్షుడు మాజీ సి.ఎం.వై.యస్, జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 23న చేపట్టే యువత పోరు కార్యక్రమం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సంధర్భంగా వైకాపా పట్టణ అధ్యక్షులు మన్సూర్, మాదూరి గౌడ్ మాట్లాడుతు కూటమి ప్రభుత్వం నిరుద్యోగ భృతి రూ.3000, 20లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీలు ఇచ్చిందని, అధికారం చేపట్టి ఏడాది పూర్తి అయిన అమలు చేయలేదని అందుకు నిరసనగా 23న కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరుగు తుందని కావున జిల్లా వ్యాప్తంగా యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాషా,సవివుల్లా, భార్గవ్, అబ్దుల్లా, జావీద్, కేశవ,యూనస్, లడ్డు పాల్గొన్నారు.

## దిన చర్యలో యోగా ఒక భాగస్వామ్యం కావాలి -ఎమ్మెల్యే

**నందికొట్కూరు, జూన్ 21, ప్రభాతవార్త:**

ప్రతి మనిషికి దిన చర్యలో యోగా ఒక భాగస్వామ ం కావాలని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర ్య అన్నారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సంధర్భంగా స్తానిక మార్కెట్‌యార్డు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి యోగా చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు శారీరక మానసిక ఆరోగ్యానికి



మార్గం యోగా ఒక సాధనమని శారీరక ఆరోగ్యానికి మార్గం చూపుతుందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి,సిడిపిఓ మంగవల్లి,వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే కోర్టు ఆవరణంలో సీనియర్ సివిల్ జడ్జి, ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్.రాజశేఖర్, ఎక్సైజ్‌శాఖ పోలీసు స్టేషన్‌లో సి.ఐ.రామాంజనేయులు, ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. కొణిదేల జిల్లా పరిషత్ పాఠశాలలో ఉద్యార్థులు సూర్య నమస్కారం అత్యంత అధ్భుతంగా నిర్వహించారు.

## వికలాంగులు, సీనియర్ సిటిజెన్లకు ఉచితంగా పరికరాలు

**రు ద్రవరం, జూన్ 21, ప్రభాతవార్త:** అడిప్ స్కీం క్రింద వికలాంగులు, సీనియర్ సిటిజన్లకు అవసరమైన పరికరాలను ఉచితంగా అందజేస్తారని నంద్యాల జిల్లా కలెక్టర్ తెలియజేశారని రుద్రవరం ఎంపిడిఓ భాగ్యలక్ష్మి శనివారం విడుదల చేసిన పత్రికాప్రకటనలో తెలిపారు. జూలై1న ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 5గంటలవరకు మండల పరిషత్ కార్యాలయం ఆళ్లగడ్డ నందు పరికరాలు పంపిణీచేస్తారన్నారు. అవసరమైన వికలాంగులు, సీనియర్ సిటిజెన్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు

## నిత్యం యోగాతో ఆరోగ్యం

**తుగ్గలి, జూన్ 21, ప్రభాతవార్త:**


యోగా ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగ స్వామ్యం కావాలని, నిత్యం యోగాతో ఆరోగ్యం వలన మానసిక ఆరోగ్యం సిద్దిస్తుందని ఎంపిడివో విశ్వమోహన్, మాజీ జడ్పీటిసి వరలక్ష్మి అన్నారు. శనివారం స్తానిక మండల పరిషత్ పాఠశాల ఆవరణంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవి,మండల ప్రత్యేక అధికారి యోగా మండల నోడల్ ఆఫీసర్ డాక్టర్.జి.అమర్నాథ్, డిప్యూటి ఎంపిడివో శ్రీహరి,ఎవో మహబూబ్‌బాష, ఎంఈవో రమా వెంకటేశ్వర్లు, ఏవో సురేష్‌బాబు, యోగా ట్రైనర్లుల చందునాయక్, రంగస్వామి, విద్యార్థులతో కలిసి యోగా ఆసనాలు చేశారు.ఆలాగే సాధన విద్యానికేతన్, నోవి కాన్సెప్ట్ హైస్కూలో ఆ పాఠశాలల పాధ్యాయులు యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వక్తలు మాట్లాడుతు ప్రతి ఒక్కరు ఆహా రాన్ని ప్రతి దినం ఎలా తీసుకుంటారో అలాగే యోగా ఎంతో అవసరమన్నారు. మైనార్టీ నాయకులు అల్లా ప్రకాష్, మాజీ వైస్ ఎంపిపి భాస్కర్, ప్రధానోపాధ్యాయులు ఆగస్టింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మైపర్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**కర్నూలు విద్య, జూన్ 21, ప్రభాతవార్తః**
కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు శనివారం ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత ్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులచే యోగాసనాలు వేయించి యోగా గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె మహాలక్ష్మీ మాట్లాడుతూ ప్రతిఒక్కరు యోగాను అలవర్చుకోవాలని దాని వల్ల ఆరోగ్యం ఎంతో బాగుంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో 17వ వార్డు కార్పొరేటర్ పద్మలత, సచివాలయ సిబ్బంది, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్ విదా ్యర్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సిల్వర్‌సెట్ ఫలితాలు విడుదల

– వీసీ ఆచార్య వి వెంకట బసవరావు

**కర్నూలు విద్య, జూన్ 21, ప్రభాతవార్తః**

ఉమ్మడి రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన సిల్వర్‌సెట్ ఫలితాలు శనివారం రాయలసీమ యూనివర్శిటి వీసీ క్లస్టర్ యూనివర్శిటి ఇంచార్జ్ వీసీ ఆచార్య వి వెంకట బసవరావు, రిజిష్టర్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిల్వర్ సెట్ పోటీ పరీక్షకు వేల మంది విద్యార్థులు పోటీపడేవారని ఇక్కడ చదివే విద్యార్థులు ఎంతో మంది ఉన్నత శిఖరాలు అధిరోహించారని గుర్తుచేశారు. సిల్వర్‌సెట్‌కు అర్హత సాధించిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. రిజిష్ట్రర్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మే 29న సిల్వర్‌సెట్ పరీక్ష నిర్వహించామన్నారు. సిల్వర్‌సెట్ పరీక్షకు 1196 మంది విద్యార్థులు హాజరు కాగ దాంట్లో 1085 మంది విద్యార్థులు సెట్ అర్హత సాధించారని తెలిపారు. బిఏలో మొదటి ర్యాంకు ఈపూరు సుస్మిత, బికాంలో మొదటి ర్యాంకు జి మానస, బిఎస్సీలో మేథమెటిక్స్‌లో మొదటి ర్యాంకు పి చిరుహాసిని, బిఎస్సీ లైఫ్ సైన్స్‌లో మొదటి ర్యాంకు షేక్ హమ్మా లేహర్లు మొదటి ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈకార్యక్రమంలో సిల్వర్ జూబ్లి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్స్ డా.జి శ్రీనివాస్, డా.ఇందిరాశాంతి, డా.కె వెంకటరెడ్డి, సిల్వర్‌సెట్ కన్వీనర్ డా.మహమ్మద్ వహిద్, వైస్ ప్రిన్సిపాల్ డా.ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని సచివాలయాల్లో యోగా దినోత్సవ వేడుకలు

**రుద్రవరం, జూన్ 21, ప్రభాతవర్త:**

మండలంలోని అన్ని గ్రామసచివాలయాల్లో శనివారం ప్రజాప్రతినిధులు, సిబ్బంది యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, మండల ప్రత్యేకాధికారులు, ఎంపిడిఓ, తహాశీల్దారు, మండలపరిషత్ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది, ఐకెపి, మండల ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం తరలిస్తే జైలుకే

– ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు – ఆదోని ఎక్సైజ్ ఎస్.కె.జె. సీఐ సైదుల్

**ఆదోనీరూరల్, జూన్21, ప్రభాతవార్త;**

అక్రమ మద్యం సరఫరా చేస్తే జైలుకు తంలలిస్తామని ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆదోని ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె. సైదుల్ అన్నారు. శనివారం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కౌతాళం మంలం కాఙకి, పొదలకుంట గ్రామాల మధ్య వాహనాలు తనిఖీ చేస్తుండగా పొదలకుంట గ్రామానికి చెందిన లక్కీ శివ అనే వ్యక్తి కర్ణాటక మద్యాన్ని తరలిస్తూ పట్టుబడ్డాన్నారు. సదరు వ్యక్తి వద్ద నుంచి 12 కర్ణాటక మద్యం బాక్సులు, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఎప్పటికప్పుడు అక్రమ మద్యం సరఫరా గాకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పిల్లలకు తల్లికి వందనం అమలు చేయాలి

**ఆలూరు రూరల్, జూన్ 21, ప్రభాతవార్త:**

అంగన్‌వాడీ పిల్లలకు తల్లికి వందనం, సంక్షేమపథకాలు అమలు చేయాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, మినివర్కర్ల జిఓ ఇవ్వాలని కోరుతూ శనివారం ఆలూరు అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యాలయంలో ఐసిడిఎస్ సిడిపిఓకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం అంగన్‌వాడీలు మాట్లాడుతూ తాము పేదకుటుంబాలకు చెందిన గర్భిణీ, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు సేవలందిస్తున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగలేదన్నారు. 12వేల లోపు ఆదాయం ఉన్న వారందరికీ సంక్షేమపథకాలు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ అంగన్‌వాడీ వర్కర్లకు రూ.11,500, మినీ వర్కర్లకు రూ.7వేలు గౌరవవేతనం మాత్రమే ఇస్తున్నారన్నారు. అంగన్‌వాడీలు ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు కానందున సంక్షేమపథకాలు అమలుచేయడం లేదన్నారు. అంగన్‌వాడీ పిల్లలకు తల్లికి వందనం, పదవీవిరమణచేసిన వారికి పెన్షన్ రావడం లేదన్నారు. రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వ ఉద్యోగులకు తిరస్కరిస్తున్నారన్నారు. సంక్షేమపథకాలు అమలుకాక వర్కర్లు, హెల్పర్లు, మినీవర్కర్లకు లబ్ధిదారులకు ఎఫ్ఆర్ఎస్ అమలు కాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నెట్ అందుబాటులో ఉండదు, ఫోన్లు పనిచేయడం లేదన్నారు. సరుకులన్నీ ఒకేసారి రావడం లేదన్నారు. ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేసి, మినిసెంటర్లను మెయిన్‌సెంటర్లుగా మారుస్తూ జిఓ ఇవ్వాలని ఈనెల 28న కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తామని వారు తెలిపారు.

## బుట్టా పౌండేషన్ ద్వార మండలానికో వాటర్ ట్యాంకర్,బోరు బండి ఏర్పాటు

**గోనెగండ్ల, జూన్, 21, ప్రభాతవార్త :**
బుట్టా పౌండేషన్ ద్వార గోనెగండ్ల మండలంకు శాశ్వితంగా ఒక స్టీల్ వాటర్ ట్యాంకర్,రైతుల కోసం ఉచితంగా బోరు వేసేందుకు ఒక బోరు బండిని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని ఇందుకు ఎమ్మిగనూరు వైసీపీ ఇన్‌చార్జి మాజీ ఎంపీ బుట్టా రేణుక సానుకూలంగా స్పందించినట్లు మాజీ ఎంపీపీ,మండల కన్వీనర్ కృష్ణారెడ్డి,రాష్ట్ర సాంస్కృతి విభాఘం కార్యదర్శి కాశీరెడ్డి,తాలూక బీసీ సెల్ అధ్యక్షుడు మురళి నాయుడు అన్నారు.శనివారం మాజీ ఎంపీ బుట్టా రేణుక జన్మదినం సందర్భంగా కారాల్యయం నందు కేక్‌కట్ చేశారు.బుట్టా చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అలాగే వృద్దులకు,పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద రైతులు తమ భూములలో బోరు వేసుకునేందుకు గాను ఉచిత బోరు బండిని బుట్టా ఫౌండేషన్ ద్వార ఏర్పాటు చేయన్నునట్లు తెలిపారు.తాగునీటి సమస్య ఉండే గ్రామాలకు,శుభకార్యలకు ఉచింతగా వాటర్ ట్యాంక్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అల్లాబకాష్,చికెన్ రాజా,కులుమాల మాజీ సర్పంచ్ శ్రీనివాసులు,అగ్రహారం సర్పంచ్ రంగారెడ్డి,దొరబాబు,వలి,ఉపేంద్ర,ముల్ల పెద్దవలి,గోవింద్,వైస్ ఎంపీపీ వెంకట్రామిరెడ్డి,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు

**పాములపాడు రూరల్, జూన్ 21, ప్రభాతవార్తః**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం శనివారం పాములపాడు ఏపీ మోడల్‌స్కూల్, మండలం లోని అన్ని పాఠశాలల యందు, సచివాలయాల యందు ఘనంగా నిర్వహించారు. యోగా కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎంఎన్‌వి రాజు, తహశీలా ్దర్ సుభద్రమ్మ, ఎంపీడిఓ చంద్రశేఖర్, ఎస్ఐ సురేష్‌బాబు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నాగ రవీ ంద్ర, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, అయా శాఖల అధికారులు, నాయకులు, ప్రజలు విద్యార్థులు యోగా కార్యకమంలో పాల్గొన్నారు. పాములపాడు గ్రామంలో వివేకానంద విద్యావిహార్ పాఠశాల యందు తహశీల్దార్ ప్రత్యేక అధికారి ఎంపీడిఓ, పాఠశాల కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్ గోపాల్, యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్బంగా ప్రత్యేక అధికారి తహశీల్దార్, ఎంపీడిఓలు మాట్లాడుతూ యోగాతో ఆరోగ్యం, యోగాతో మానసిక ప్రశాంతత, యోగాతో ఒత్తిడికి దూరం కావడం అన్నివిధాలుగా యోగా వల్ల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని యోగా అవర్చుకోవడం వల్ల ఒత్తిడికి దూరంగా ఉంటామని ప్రతిఒక్కరు యోగా అలవర్చుకోవాలని కోరారు.

## యోగ రోజువారి జీవితంలో అలవాటుగా మారాలి

**ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ..**
**ఆదోని జూన్ 21 ప్రభాతవార్త :**
యోగ దేశ వారసత్వ సంపద భావితరాలకు ముందుకు తీసుకెళ్లే బాధ్యత ఈ తరం యువత మీద ఉందని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. శనివారం ఉదయం ఆదోని పట్టణం మున్సిపల్ గ్రౌండ్ నందు 11వ అంతర్జాతీయ యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని, ప్రతి ఒక్కరు దీన్ని దైనందిన జీవితంలో భాగంగా తీసుకోవాలని సూచించారు. యోగా మన సమగ్ర ఆరోగ్యానికి ఎంతో అవసరం. దీని వల్ల ఆత్మస్థైర్యం, ఏకాగ్రత, శాంతి పెరుగుతాయి. ప్రతి ఒక్కరూ యోగా సాధనను అభ్యాసంగా మలుచుకోవాలి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యోగా గురువులు వివిధ ఆసనాలు, ప్రాణాయామాల ప్రదర్శనలతో ప్రజలకు యోగా ప్రాముఖ్యతను వివరించారు... ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ కృష్ణ, మున్సిపల్ చైర్పర్సన్ లోకేశ్వరి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శిశిర దీప్తి, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ షఫీ ఉల్లా, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆదోని ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రిన్సిపాల్ మురళీ మోహన్ అధ్యక్షతన యోగా గురువు వేను గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు యన్ సి సి కాడెట్లు పాల్గొన్నారు. యన్ యస్ యస్ అధికారులు జోనాథన్ విక్లిఫ్, వెంకట్ రామిరెడ్డి, నిక్ యన్ సి సి అధికారులు గోవింద, ఈరమ్మ, అధ్యాపకులు అయ్యప్ప, రామకృష్ణ, ఇందిరా, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆదోని పట్టణంలో పాఠశాలలు గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలల్లో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు



## ఇదేం పద్ధతి ..!

### : బూట్లతోనే యోగ ఆసనాలు

**పెద్దకడబూరు జూన్ 21 ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దాదాపు నెల రోజులుగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమం శనివారం మండలంలో అన్ని గ్రామాల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు దగ్గర యోగ డే వేడుకలు నిర్వహించారు ఈ వేడుకల్లో అన్ని శాఖల అధికారులు అధికార రాజకీయ పార్టీ నాయకులు హాజరయ్యారు మండల కేంద్రమైన పెద్దకడబూరులో మోడల్ స్కూల్ నందు ఏర్పాటుచేసిన యోగ డే వేడుకలకు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి మాజీ ఎంపీపీ టిడిపి మహిళా జిల్లా కార్యదర్శి నరవ శశిరేఖ మండల ప్రభుత్వ ముఖ్య అధికారులు స్పెషల్ ఆఫీసర్ నాగరాజు రావు తాసిల్దార్ గీత ప్రియదర్శిని ఎంపీడీవో ప్రభావతి యు ఆర్ డి జయరాముడు తదితరులు వేదికపై పాల్గొని యోగ ఆసనాలు వేశారు అయితే మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాఘవేంద్ర కనీసం బూట్లు కూడా విప్పకుండా వేదికపై యోగ ఆసనాలు వేయడంపై పలు విమర్శలకు దారితీసింది బూట్లు వేసుకొని వేదికపై కూర్చోవడం వల్ల తోటి అధికారులు మహిళ అధికారులు రాజకీయ నాయకులు ఇదేం పద్ధతి అంటూ తీవ్ర ఇబ్బందులు పడినట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి బూట్లు వేసుకొని యోగాలో పాల్గొన్న ప్రిన్సిపాల్ రాఘువేంద్ర ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి యోగ డే వేడులను విజయవంతం చేసినందుకు మండల అధికారులకు టిడిపి రాష్ట్ర నాయకులు రమాకాంత్ రెడ్డి శశిరేఖ మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న లు కృతజ్ఞతలు తెలిపారు యోగ తోనే ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని యోగ చేయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆయా ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది పలు గ్రామాల్లో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన అధికారులు



**ఎమ్మిగనూరు. జూన్ 21 ప్రభాతవార్త :**
ఎమ్మిగనూరు పట్టణంలోని ఎరువులు దుకాణాలు తనిఖీలు చేసిన వ్యవసాయ అధికారులు ఖాద్రి. శివశంకర్ లుమాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు. సరసమైనా ధర్లకు అందుబాటులో ధర్ల పట్టిక పెట్టాలన్నారు. అదేవిధంగా శ్రీ శివ శంకర ఫర్టిలైజర్స్ నందు పెస్టిసైడ్స్ షాప్ ఇన్స్పెక్షన్ చేయగా ప్రిన్సిపల్ సర్టిఫికెట్ నందు లాన్సర్ గోల్డ్ పురుగుమందు ఇంక్లూడ్ కానందున మొత్తం స్టాకు అనగా 0.893 మెట్రిక్ టన్నులుగా మరియు దీని విలువ రూ.14.59 లక్షలు తాత్కాలికంగా అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగిందన్నారు. అలాగే ఎమ్మిగనూరు మండలంలో డీలర్లందరికి తెలియజేయడం ఏమనగా ప్రతి పురుగ్నుమదులను ను కూడా ప్రిన్సిపల్ సర్టిఫికేట్ లో ఇంక్లూడ్ అయిన వాటిని మాత్రమే రైతులకి విక్రయించాలన్నారు. విక్రయాదార్లు పురుగుమందులు అమ్మే ప్రతి డీలర్ కూడా ప్రిన్సిపల్ సర్టిఫికెట్లో ఇంక్లూడ్ చూసుకోవాలన్నారు. లేని పక్షంలో వారిపై కేసులు నమోదు చేసి. సరుకును సిజ్ చేస్తామన్నారు.

## మద్దిలేటయ్యకు పోటెత్తిన భక్తులు

**బేతంచెర్ల, జూన్ 21, ప్రభాతవార్తః**
ప్రముఖ వైష్ణవి పుణ్యక్షేత్రమైన శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహాస్వామి ఆలయానికి శనివారం భక్తులు పోట్టెత్తారు. ఇటు విద్యాసంస్థలు, అటు రైతులకు ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుండడంతో స్వామివారికి మొక్కులు తీర్చుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి అధికంగా తరలిరావడం జరిగింది. స్వామి వారిని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉప కమిషనర్ మరియు ఈవో రామాంజనేయులు ఆద్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.



## అంతర్జాతీయ యోగా దినోత్సవంలో.. ప్రముఖులు



**బేతంచెర్ల, జూన్ 21, ప్రభాతవార్తః**
రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర అంతర్జాతీయ యోగా దినోత ్సవం సందర ్భంగా మండలంలో పలువురు ఉన్నతాధికారులు, ప్రముఖులు ఉదయాన్నే వేదికల వద్దకు చేరుకొని శనివారం యోగసనాలు చేయడం జరిగింది. నగర పంచాయితీ కమిషనర్ హరిప్రసాద్ ఆద్వర్యంలో చౌడేశ్వరీదేవి ఫంక్షన్ హాల్ నందు తహశీల్దార్ నాగమణి, ఎంపీడిఓ ఫజుల్ రహిమాన్ ఇతర అధికారులతో కలిసి యోగాసనాలు చేయడం జరిగింది. అలాగే ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో పొదుపు, ప్రభుత్వ ఉద్యోగులు, యువకులు యోగాసానాలు చేయడం జరిగింది. అయా కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రముఖులు యోగాసనాలుచేయడం జీవితంలో చేయడం అన్నది జీవనశైలీలో భాగం అన్నది యోగాసనాల వల్ల ప్రస్తుత ఉన్నమానసిక ఒత్తిడి దూరమై శారీరక ధృడత్వం, ఆరోగ్యవంతులుగా ఉండేందుకు ఉపకరిస్తుందని వివరించారు. అయా కార్యక్రమాల్లో అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## మంత్రి బిసిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంఎల్ఏ గోరంట్లబుచ్చయ్యచౌదరి

**నంద్యాల, జూన్ 21, ప్రభాతవార్త ప్రతినిధి**
విశాఖపట ్నంలో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవం ముగించుకుని విజయవాడకు వస్తున్న క్రమంలో రాజమండ్రి ఆర్అండ్బి అతిథిగృహానికి విచ్చేసిన రోడ్లుభవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్దనరెడ్డిని రాజమండ్రి రూరల్ ఎంఎల్ఏ గోరంట్లబుచ్చయ్య చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.. ఇందులో భాగంగా పలువురు ఆర్అండ్బి ఉన్నతాధికారులు మంత్రిని కలిశారు. రాజమహేంద్రవరం జిల్లాలో జరుగుతున్న రోడ్ల అభివృద్ధిపనులు, గుంతలరహిత రహదారుల మరమ్మత్తుల్లో సాధించిన పురోగతిపై అధికారులును అడిగి మంత్రి తెలుసుకున్నారు. గత ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, ఎదుర్కొంటున్న సవాళ్లు, ప్రతిపక్షం వైఫల్యంపై చర్చించారు.



## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

**– ఆలూరు టీడీపీ ఇన్చార్జి వీరభద్రగౌడ్**
**ఆలూరు, జూన్21, ప్రభాతవార్త;**
ప్రతిఒక్కరూ మానసిక ఒత్తిడి తగ్గించుకోవడానికి యోగా చేయాలని, యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం అలవడుతుందని ఆలూరు టీడీపీ ఇన్చార్జి వీరభద్రగౌడ్ పేర్కొన్నారు. శనివారం ఆలూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయాశాఖల ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ వేదికగా 3.19 లక్షల మందితో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరుకావడం జరిగిందన్నారు. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా, ధ్యానం చేయాలని సూచించారు. అలా ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా యోగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అజయ్కుమార్, ప్రభుత్వ ఉద్యోగులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.




## నిబంధనల మేరకే స్కూల్ బస్సులు నడపాలి

**చిప్పగిరి, జూన్, 21, ప్రభాతవార్త :** ప్రైవేటు స్కూల్ యాజమాన్యం బస్సులను నిబంధనల మేరకే నడపాలని చిప్పగిరి ఎస్సై ఏపీ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మండల కేంద్రమైన చిప్పగిరి మండలం ప్రైవేట్ స్కూల్ బస్సులలో తనిఖీ చేసి రికార్డులను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ఏపీ శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రైవేట్ బస్సులు ఫిట్నెస్ కలిగి ఉండాలన్నారు. చిన్నపిల్లల విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడితే కట్టుదిట్టమైన చర్యలు తప్పు వన్నీ హెచ్చరించారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడుపుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని. పిల్లలతో స్కూలు సమయాల్లో బస్సులను మద్యం తాగి నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే ఉండదన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి ప్రైవేటు బస్సులో నడపాలని సూచించారు.



## క్రిష్ణగిరి యస్.ఐగా క్రిష్ణమూర్తి

**క్రిష్ణగిరి, జూన్21, ప్రభాతవార్త**
క్రిష్ణగిరి యస్.ఐగా జి.క్రిష్ణమూర్తి శనివారం భాద్యతలు తీసుకున్నారు. ఈయన తుగ్గలి మ ండలంలో యస్.ఐగా విధులు నిర్వహిస్తూ బదిలిపై క్రిష్ణగిరికి వచ్చారు. ఇక్కడ విధులు ని ర్వహిస్తున్న మల్లికార్జున కర్నూలుకు త్రీ టౌన్కు బదిలి అయ్యారు. విధుల్లో చేరిన యస్. ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు పరిరక్షిస్తామన్నారు. మట్కా, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. పాక్షన్ గ్రామాలపై ప్రత్యేక ని ఘా పెడతామన్నారు. పర్మిట్ లేని వాహానాలను సీజ్ చేస్తామన్నారు. వాహానం నడపాలంటే డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా ఉండాలన్నారు.

**సన్మాణం:** బదిలిపై వెళుచున్న యస్.ఐ మల్లికార్జున సహచర యస్.ఐ సిబ్బంది సన్మాణం చేశారు. మండలంలో శాంతి భద్రతలను సక్రమంగా నిర్వహించాడని సిబ్బంది తెలిపారు. మండలంలో ఎలాంటి రిమార్కు లేకుండా ఉద్యోగ నిర్వహణ చేశాడని సహచర ఉద్యోగు లు తెలిపారు.

## బ్యాంకు రుణాలపై అవగాహన కల్పించాలి

**– కెనరా బ్యాంకు జిల్లా మేనేజర్ రామచన్ద్రరావు**

**మంత్రాలయం, జూన్21, ప్రభాతవార్త;**
మంత్రాలయం నియోజకవర్గంలోని ప్రజలకు బ్యాంకులు అందిస్తున్న రుణాలపై అవగాహన కల్పించాలని కెనరా బ్యాంకు జిల్లా మేనేజర్ రామచంద్రరావు అన్ననరు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రకాల బ్యాంకు మేనేజర్లు, ఐకేపీ ఏపీఎంలతో జేఎంఎల్బీసీ (జాయింట్ మండల్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా ప్రజలకు, రైతులకు, వ్యాపార వేత్తలకు, పొదుపు మహిళలకు అందించే రుణాలపై విరివిగా తెలియజేయాలన్నారు. వ్యవసాయ రుణాలు, బంగారు రుణాలు, వ్యక్తిగత రుణాలు, పొదుపు రుణాలు, ముఖ్యంగా ప్రభుత్వం అందించే రాయితీ రుణాలపై అవగాహన కల్పించాలని కోరారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంకుల అభివృద్ధికి సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ అబ్దుల్ రహమాన్, ఎంపీడీఓ నూర్జహాన్, కెనరా, ఎస్బీఐ, ఏపీజీబీ మేనేజర్లు ఆళ్లగడ్డ నాగార్జున, రాజశేఖర్, కృష్ణ, ఏపీఎంలు రాజశేఖర్, శ్రీనివాసులు, సత్యన్న పాల్గొన్నారు.



## గడివేముల పీహెచ్సీని తనిఖీ చేసిన డీఐఓ

**– సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చూడాలి**
**– డీఐఓ డాక్టర్ సుదర్శన్**

**గడివేముల, జూన్21, ప్రభాతవార్త;**
సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండేలా వైద్యసిబ్బంది ఎప్పటికప్పుడు అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలని నంద్యాల జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి (డీఐఓ) డాక్టర్ సుదర్శన్ ఆదేశించారు. ఈ మేరకు శనివారం గడివేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్సీ)ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రోగుల వివరాలను, రికార్డులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని పెసరవాయి గ్రామంలో జరుగుతున్న ఇమ్యూనైజేషన్ సెషన్కు వెళ్లి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతిసారి ఎలా ప్రబలుతుంది, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ప్రజలు కలుషిత నీటిని తాగరాదన్నారు. నీటిని వేడి చేసి తాగాలన్నారు. సురక్షితమైన నీటినే తాగాలని సూచించారు. వర్షాలు కురుస్తున్నందు వల్ల నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సీజనల్ వ్యాధులు, అతిసారాపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మహేశ్వరరెడ్డి, సూపర్వైజర్ మనోహర్, ఏఎన్ఎంలు,, సిబ్బంది ఆలీబాషా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన తహసీల్దార్

**– ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి**
**– తహసీల్దార్కు సూచించిన ఎమ్మెల్యే**



**మంత్రాలయం, జూన్21, ప్రభాతవార్త;** మంత్రాలయం నియోజకవర్గ ఎమెల్ల్యే వై.బాలనాగిరెడ్డిని శనివారం మంత్రాలయం తహసీల్దార్ రమాదేవి రాంపురం గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి, శాలువాతో సన్మానించారు. వీరితో పాటు వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు భీమారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ జయరామిరెడ్డి, వీఆర్వో హరిత తదితరులు ఉన్నారు. రైతులు, అన్నివర్గాల ప్రజలు తహసీల్దార్ కార్యాలయానికి వివిధ సమస్యలపై వస్తే పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే తహసీల్దార్కు సూచించారు.

## మీర్జాపురంలో సారా విక్రేతలను తనిఖీచేసిన ఎస్ఐ గోపాల్



**కొలిమిగుండ్ల, జూన్ 21, ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని మీర్జాపురం గ్రామంలో శనివారం కొలిమిగుండ్ల సిఐ రమేష్బాబు అదేశాల మేరకు ఎస్ఐ గోపాల్ తన సిబ్బందితో కలిసి మీర్జాపురం గ్రామంలోని నాటుసారా మరియు బెల్టుషాపుల ఇళ్ళనుతనిఖీచేశారు. అనంతరం గ్రామప్రజలను సమావేశపరిచి ఎస్ఐ గోపాల్ మాట్లాడుతూ మద్యానికి బానిసలు కావద్దని మద్యంకు బానిసలు కావడం వల్ల వారి కుటుంబం వీధినపడుతుందని మరియు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలంతా ఐక్యమత్యంగా ఉండి సుఖసంతోషాలతో జీవించాలని ఈసందర్భంగా ప్రజలనుద్దేశంచి మాట్లాడారు.

## యోగాతో మానసిక ప్రశాంతత

**– రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ**



**దేవనకొండ, జూన్21, ప్రభాతవార్త;** ప్రతిఒక్కరూ మానసిక ఒత్తిడి తగ్గించుకోవడానికి యోగా చేయాలని, యోగాతోనే మానసిక ప్రశాంతత ఉంటుందని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేర్కొన్నారు. శనివారం మండలంలోని జిల్లెడబుడకల గ్రామంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు, విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా, ధ్యానం చేయాలని సూచించారు. అలా ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా యోగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, సచివాలయ సిబ్బంది, పాఠశాల విద్యారు ్థలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముళ్లకంపల తొలగింపుకు నిధులు

**– ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసిన టీడీపీ నాయకులు**



**దేవనకొండ, జూన్21, ప్రభాతవార్త;** గత 15 రోజుల క్రితం పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్కుమార్ను దేవనకొండ మండల టీడీపీ నాయకులు కలిసి కొత్తపల్లి రిజర్వాయర్ కుడి కాలువలో ముళ్లకంపలు పెరిగిపోయి, నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్నాయని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే నిధులు మంజూరయ్యేలా కృషి చేశారు. శనివారం ముళ్లకంపల తొలగింపు పనులను చేపట్టారు. ఈ సందర్భంగా పనులను టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్గౌడ్, సర్పంచ్ నాగరాజుగౌడ్, హెచ్ఎన్ఎస్ఎస్ డీఈ రామాంజనేయులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. దేవనకొండ మండలంలోని పిల్ల కాలువలు పూర్తి చేసి 46 వేల ఎకరాలకు సాగునీరు అందించాలన్న ఉద్దేశ్యంతో రూ.200 కోట్లతో ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరైన వెంటనే పనులను ప్రారంభిస్తామని హెచ్ఎన్ఎస్ఎస్ ఈఈ గుణకర్రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రంలో హెచ్ఎన్ఎస్ ఏఈ, జేఈలు, నేలతలమరి గ్రామస్తులు పాల్గొన్నారు.

## యోగాను మన దినచర్యలో భాగం చేయాలి



**నందవరం, జూన్ 21, ప్రభాతవార్తః** యోగాను ఒక్కరోజు మాత్రమే కాదు జీవితకాలం అచరించాలని ప్రపంచశాంతిని కాపాడడానికి యోగా ఒక సన్మార్గమని యోగాను మన దినచర్యలో భాగం చేసుకోవాలని మండల రెవిన్యూ అధికారి కె శ్రీనివాసులు వివిధ అధికారులు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత ్సవాన్ని పురస్కరించుకొని ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర 2025లో భాగంగా శనివారం నందవరం రెయిన్బో స్కూల్, జినియస్ గ్లోబుల్ స్కూల్, మాచారపురం, ఇబ్రహింపురం, గురజాల తదితర గ్రామాల్లో యోగా దినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యోగా మన దినచర్యలో భాగంగా చేయాలని ఆయన సూచించారు. జూన్ 21న ప్రధాని నరేంద్రమోఢీ అంతర్జాతీయ యోగా దినోత ్సవాన్ని ప్రకటించారని తెలిపారు. యోగాతో పరిపూర్ణమైన మానవులుగా తయారవుతారని శారీరక ధారుఢ్యంతో పాటు మానసిక ఉత్తేజాన్ని అందించడంలో యోగా దోహదపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు, గ్రామప్రజలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బుట్టా రేణుక జన్మదిన వేడుకలు



**ఎమ్మిగనూరు క్రైం, జూన్ 21 ప్రభాతవార్తః**
వైసిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక 53వ జన్మదిన వేడుకలు ఎమ్మిగనూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ, మండల పార్టీ శ్రేణులు ఈ వేడుకలను ఉత్సాహభరితంగా, సేవా దృక్పథంతో నిర్వహించడం జరిగింది. ముందుగా పట్టణ అధ్యక్షులు నాగేశప్ప, జిల్లా అధికార ప్రతినిధి కదిరి కోట సునీల్ మునిసిపల్ వైస్ ఛైర్మన్ ,నియోజకవర్గ యువజన అధ్యక్షుడు నజీర్ అహమ్మద్, 33వ వార్డు ఇంచార్జీ వడ్డే వీరేష్, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు శివప్రసాద్, అధ్వర్యంలో బుట్టా రేణుక దీర్ఘాయుష్కతో కూడిన ఆరోగ్యవంతమైన జీవితం, ప్రజాసేవలో మరింత శక్తి సామర్థ్యాలతో ముందుకు సాగిలని శ్రీశ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాల నందు రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణి చేసి అనాథాశ్రమాన్ని సందర్శించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం వైసిపి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి కార్యకర్తలు మిఠాయిలు పంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బుట్టా రేణుక పై తమ అభిమానం, గౌరవాన్ని వ్యక్తపరిచారు.

## పార్కు స్థలాన్ని ఖాళీ చేయాలి..

**అర్హతలు బట్టి ఇళ్ళులు మంజూరు చేస్తాం..: జేసీ బి.నవ్య**

**కర్నూలు జూన్ 21, ప్రభాతవార్తః** శనివారం కల్లూరు అర్బన్ 19వ వార్డు నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీ యల్.పి. నెంబర్ 116/89 లో అన్యాక్రాంతమైన పార్కు స్థలాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు, ఆర్డీవో సందీప్లు శనివారం పరిశీలించారు. పార్కు స్థలంలో నివాస ముంటున్న వారితో మాట్లాడి, వారి సమస్యలు విన్నారు. పార్కు స్థలంలో నివాసాలు ఏర్పాటు చేయడం కోర్టు ఆదేశాలకు విరుద్ధమని, ఖాళీ చేయాలని వివరించారు. అక్కడ ఉన్న ప్రజల అభ్యర్థన మేరకు గృహాల కోసం దరఖాస్తు చేసుకుంటే అర్హతలు బట్టి మంజూరు చేస్తామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. అన్యాక్రాంతమైన పార్కు స్థలాలయందు ప్రస్తుతం ఉన్న స్థితి గతులను క్షేత్రస్థాయిలో సర్వే చేసి పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, వి.ఆర్.ఓలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ జండా విరిచిన వారిపై చర్యలు తీసుకోవాలి.

**వైసీపీ పట్టణ అధ్యక్షుడు దేవా**



**ఆదోని జూన్ 21 ప్రభాతవార్త.** వైసిపి పార్టీ జండా విడిచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వైసీపీ పట్టణ అధ్యక్షుడు దేవా అన్నారు పట్టణంలోని తొమ్మిదవ వార్డులో గుర్తుతెలియని వ్యక్తులు జండా విరిచారని తొమ్మిదవ వార్డులో సందర్శించాలని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ ఆదేశాల మేరకు అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు మాటలు విని ఈ విధంగా జెండాలు విరిస్తే వాళ్లెప్పుడు వారి కుటుంబాలే రోడ్డున పడతాయని. మళ్లీ వైసీపీ పార్టీ అధికారంలోకి వస్తుందని అప్పుడు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు టౌన్ వైడ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## టిడిపి కార్యకర్త మృతి నివాళ్లు అర్పించిన టిడిపి నాయకులు



**కొలిమిగుండ్ల, జూన్ 21, ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని నాయినిపల్లె గ్రామానికి చెందిన యర్రబోతుల నాగిరెడ్డి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి సమయంలో మృతిచెందాడు. ఈయన గత ఎన్నికల్లో పెట్నికోట, నాయినిపల్లె గ్రామాల్లో తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలతో సమిష్టిగా పనిచేసి ఎనో ్న సంవత ్సరాలుగా బిసి జనార్థన్రెడ్డికి ఏజెంటు లేని గ్రామాలోల ఏజెంట్లు లేని సమయంలో గత 2024లో జరిగిన సాధారణ ఎన్నికల్లో తనవంతు కృషిచేసి టిడిపి గెలుపుకు ఎంతో కృషిచేశారని ఈసందర్భంగా టిడిపి నాయకులు మండల టిడిపి ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి తెలిపారు. మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న శివరామిరెడ్డి మంత్రి అదేశాలతో మృతిచెందిన నాగిరెడ్డి ఇంటివద్దకు వెళ్లి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈయన కుటుంబానికి పార్టీ అండదండలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు.